ఈవీఎంలు తనిఖీ



ఈవీఎంలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ మల్లికార్జున


- గోదామును పరిశీలించిన కలెక్టర్, ఆర్వోలు

విశాఖపట్నం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): చినగదిలి తహసీల్దారు కార్యాలయం సమీపంలో గల గోదాములో ఉన్న ఈవీఎంలు, వీవీప్యాట్లను శనివారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టరు ఎ.మల్లికార్జున పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ఈవీఎంలు, వీవీప్యాట్లను సిబ్బందితో ఓపెన్ చేయించారు. కలెక్టర్ వెంట ఆర్వోలు హుస్సేన్ సాహెబ్, సీతారామమూర్తి, డీసీవో ప్రవీణ, ఇతర అధికారులు ఉన్నారు.

స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించిన జేసీ

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలోని న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూమ్‌ను జాయింట్ కలెక్టర్ మయూర్‌అశోక్ శనివారం సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్ నిర్వహణపై అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.

ఓటు నమోదుకు నేడే తుదిగడువు -6వ పేజీలో



నేడు చంద్రబాబు ప్రజాగళం

సాయంత్రం 5.35 గంటలకు గాజువాకలో సభ

విశాఖపట్నం/గాజువాక, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి):
ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదివారం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని పాయకరావుపేట, గాజువాకల్లో ప్రజాగళం సభల్లో పాల్గొంటారు. ఆయన మధ్యాహ్నం 12.55 గంటలకు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 2.05 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. ఎయిర్‌పోర్టు నుంచి 2.10 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 2.35 గంటలకు పాయకరావుపేట వెళతారు. అక్కడ సూర్యమహల్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన సభలో పాల్గొంటారు. సభ అనంతరం సాయంత్రం 4.40 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 5.15 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన 5.35 గంటలకు పాతగాజువాక చేరుకుంటారు. సాయంత్రం ఆరు నుంచి 7.30 గంటల వరకు ఎన్నికల సభలో పాల్గొంటారు. అనంతరం 7.40 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని, రాత్రి ఎనిమిది గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయలుదేరి వెళతారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత తొలిసారిగా చంద్రబాబునాయుడు ఉత్తరాంధ్ర పర్యటనకు వస్తున్నారు. ఆదివారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట, చోడవరం, గాజువాక సభలకు తొలుత ఏర్పాట్లుచేశారు. అయితే ఒకేరోజు మూడుచోట్ల సభలు నిర్వహణ సాధ్యంకాదని పాయకరావుపేట, గాజువాకలను ఖరారుచేశారు. ఈనెల 16వ తేదీన అనకాపల్లి జిల్లా చోడవరం, ఎలమంచిలిలో చంద్రబాబునాయుడుతోపాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికల సభల్లో పాల్గొననున్నట్టు పార్టీ నేతలు చెబుతున్నారు.

విమానాశ్రయం నుంచి బైక్ ర్యాలీ

ఆదివారం గాజువాకలో ప్రజాగళం సభ నిర్వహించనున్న ప్రాంతాన్ని శనివారం విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు గండి బాబ్జీ, గాజువాక టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు పరిశీలించారు. గాజువాక 60 ఫీట్ రోడ్డులో సాయంత్రం ఆరు గంటలకు సభ ప్రారంభం కానుందని తెలిపారు. వేలాది మంది ప్రజలు హాజరుకానుండడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, విమానాశ్రయం నుంచి గాజువాక వరకు వేలాది బైక్‌లతో ర్యాలీ నిర్వహించనున్నామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. వారి వెంట నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, నల్లూరు సూర్యనారాయణ, గోమాడ వాసు, అనంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆస్తి పన్ను మరో 15% పెంపు

ఆన్‌లైన్‌లో డిమాండ్ నోటీసులు

- 2023-24లో రూ.460 కోట్లు పన్ను వసూలు
- 2024-25కి రూ.535 కోట్లు వసూలు చేయాలని లక్ష్యం
- గత ఏడాది కంటే రూ.75 కోట్లు అదనపు భారం
- అద్దె ఆధారంగా కాకుండా ఆస్తి విలువ ఆధారంగా పన్ను విధిస్తూ వస్తున్న వైసీపీ ప్రభుత్వం
- ఎన్నికల్లో తమకు ప్రతికూల అంశంగా మారుతుందని వైసీపీ అభ్యర్థుల్లో గుబులు



గత మూడేళ్లలో ఆస్తి పన్ను వసూళ్ల వివరాలు

సంవత్సరం	డిమాండ్ (కోట్లలో)	వసూలు (కోట్లలో)
2021-22	రూ.450.42	రూ.396.25
2022-23	రూ.475.51	రూ.422.15
2023-24	రూ.504.65	రూ.460.12
2024-25	రూ.535.16	రూ.20.16

(ఏప్రిల్ 11 నాటికి)

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

"నగరంలో అబిద్‌నగర్ ప్రాంతంలో గల ఒక ఇంటికి ఆస్తి పన్ను 2021-22లో రూ.11,576 ఉండగా, కొత్త విధానం అమలు తర్వాత 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.13,170కి పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.13,352కి, 2024-25 ఆర్థి సంవత్సరానికి రూ.14,698కి పెంచుతూ డిమాండ్ నోటీస్ ఆన్‌లైన్‌లో సిద్ధంగా ఉంచారు."

"మద్దిలపాలెం పిఠాపురం కాలనీలోని ఒక ఇంటికి 2021-22లో ఆస్తి పన్ను రూ.1,410 ఉండగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,146కి పెంచుతూ డిమాండ్ నోటీస్ సిద్ధం చేశారు."

ఆస్తి పన్ను పెంపునకు జీవీఎంసీ అధికారులు మళ్లీ సిద్ధమయ్యారు. గత రెండేళ్లుగా 15 శాతం వరకూ పెంచుతూ వస్తున్న అధికారులు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి మరో 15 శాతం పన్ను పెంచుతూ డిమాండ్ నోటీసులను ఆన్‌లైన్‌లో ఉంచారు. ఇదిలావుండగా ఎన్నికల వేళ ఆస్తి పన్ను పెంచుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడం తమ విజయావకాశాలపై ప్రభావం చూపుతుందని జీవీఎంసీ పరిధిలో గల నియోజకవర్గాలకు చెందిన వైసీపీ అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

జీవీఎంసీ పరిధిలో ప్రస్తుతం నివాస, నివాసేతర భవనాలతోపాటు ఖాళీ స్థలాలకు సంబంధించి 5,72,356 అసెస్‌మెంట్లు ఉన్నాయి. వీటి ద్వారా ఏటా రూ.350 కోట్లు వరకూ ఆస్తి పన్ను వసూలయ్యేది. మునిసిపల్ వ్యవస్థ ఆరంభం నుంచి నివాస, నివాసేతర భవనాలకు ఆస్తి పన్నును వాటి వార్షిక అద్దె ఆధారంగా విధిస్తూ వస్తున్నారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయం పెంచుకోవాలనే ఉద్దేశంతో ఆస్తి విలువ ఆధారంగా పన్ను విధించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆస్తి పన్ను చట్టాన్ని సవరించింది. దీని ప్రకారం నివాస భవనాలకు ఆస్తి విలువలో 0.12 శాతం, నివాసేతర భవనాలకు 0.30 శాతం, ఖాళీ స్థలాలకు 0.50 పన్ను విధించేలా మార్గదర్శకాలు రూపొందిస్తూ 2021లో జీవో (నంబర్ 198) విడుదల చేసింది. దీనిని 2021-22 ఆర్థిక సంవత్సరం రెండో అర్థభాగం నుంచే అమలుచేసేలా కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని జీవీఎంసీకి సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం సూచన ఆధారంగా 2021 ఆగస్టు ఏడున జీవీఎంసీ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆస్తి పన్ను సవరణ చట్టాన్ని ఆమోదించింది. కొత్తవిధానం వల్ల అద్దెలు పెరిగిపోతాయని, సామాన్యులు ఇబ్బంది పడతారని విపక్షాలు అభ్యంతరం తెలపడంతోపాటు, పెంపు ప్రతిపాదనను రెండేళ్లపాటు వాయిదా వేయాలంటూ కౌన్సిల్‌లో ఆందోళనకు దిగాయి. అయినప్పటికీ ... మిగతా 6వ పేజీలో

బాబోయ్... సెలవులో వెళ్లిపోవడం ఉత్తమం

ఎన్నికల వేళ జీవీఎంసీ, పోలీస్ అధికారుల గగ్గోలు

- తమకు సహకరించాలంటూ వైసీపీ నేతల ఒత్తిళ్లు
- ఉల్లంఘనలపై ఎన్నికల కమిషన్‌కు నేరుగా విపక్షాల ఫిర్యాదులు
- తాజాగా జీవీఎంసీ యూసీడీ అధికారుల సస్పెన్షన్ నేపథ్యంలో ఎప్పుడు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొనాల్సి వస్తుందోనని సిబ్బందిలో ఆందోళన
- కొన్నాళ్లు విధులకు దూరంగా ఉండాలనే యోచన



ఆంధ్రజ్యోతిలో ఏప్రిల్ 9న ప్రచురితమైన కథనం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

"ఎన్నికలు ముగిసేంత వరకూ ఏదోవిధంగా సెలవులో వెళ్లిపోవడమే మంచిదిలా ఉంది. ఒకవైపు వైసీపీ నేతలు తమ కార్యక్రమాలను జనాలను తరలించాలని, తాము ఓటర్లకు కానుకలు పంచినా చూసీచూడనట్టు వదిలేయాలని ఒత్తిడి చేస్తున్నారు. మరోవైపు విధి నిర్వహణలో పక్షపాతం వహిస్తే ప్రతిపక్షాలు నేరుగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాయి. ఏ క్షణంలో ఎలాంటి ఇబ్బందుల్లో పడిపోతామో తెలియడం లేదు"

- ఇదీ జీవీఎంసీ, పోలీస్ అధికారుల్లో అత్యధికులు వ్యక్తంచేస్తున్న అభిప్రాయం.

ప్రభుత్వ ఉద్యోగులంతా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు దూరంగా ఉంటూ ఓటర్లను ప్రలోభపెట్టేందుకు యత్నించే రాజకీయ నేతలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణకు వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసింది. ఈ బృందాలు నిరంతరం నిఘా పెట్టడంతోపాటు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, పత్రికల్లో వచ్చే కథనాల ఆధారంగా అభియోగాలు, ఆరోపణలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. విచారణలో అధికారులు, ఉద్యోగులపై వచ్చే ఆరోపణలు వాస్తవమేనని రుజువైతే శాఖాపరంగా చర్యలు తీసుకోవడంతోపాటు ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా నిషేధం విధిస్తున్నారు. ఇది ఉద్యోగుల సర్వీసుపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

అయితే మరోవైపు వైసీపీ నేతలు మాత్రం వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా తిరిగి గెలుపొందాలనే ధ్యేయంతో తమకు అనుకూలంగా పనిచేయాలంటూ అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. 'మీకు మావల్లే పోస్టింగ్ వచ్చిందనే విషయాన్ని మర్చిపోవద్దంటూ' తమకు ... మిగతా 6వ పేజీలో

జీవీఎంసీ యూసీడీ ఏపీడీకి షోకాజ్

- ముగ్గురు సీవోలు సస్పెన్షన్
- పలువురు ఆర్పీలు తొలగింపు

విశాఖపట్నం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లోని యూసీడీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్‌కు కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శనివారం షోకాజ్ నోటీస్ జారీచేశారు. అలాగే 17,18,19 వార్డుల కమ్యూనిటీ ఆర్గనైజర్లు తిరుమల రావు, నరసింహులు, ఎస్.వి.రమణలపై సస్పెన్షన్ వేటు వేశారు. ఎన్నికల వేళ నగరంలో డ్వాక్రా మహిళలు, వారి కుటుంబ సభ్యుల వివరాలు చెప్పాలని యూసీడీ విభాగంలో కొంతమంది సీవోలు వాట్సాప్‌లలో సందేశాలు పంపినట్టు వెలుగులోకి రావడంతో విచారణ చేపట్టాల్సిందిగా జీవీఎంసీ అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనాథన్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఆయన నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకున్నట్టు శనివారం ఒక ప్రకటనలో కలెక్టర్ తెలిపారు. జోన్-3 ఏపీడీ దుర్గాప్రసాద్‌కు షోకాజ్ జారీ చేయడంతోపాటు ఎన్నికల విధుల నుంచి తప్పించారు. ఇదే వ్యవహారంతో సంబంధం ఉన్న పలువురు రిసోర్స్ పర్సన్‌లను తొలగించామని కలెక్టర్ తెలిపారు.

పట్టపగలు కిడ్నాప్

- పోలీసులు ఉరుకులు పరుగులు
- గంటల వ్యవధిలో కిడ్నాపైన వ్యక్తి గుర్తింపు
- నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వివాహేతర సంబంధమే కారణం?



ఎం.వి.పి.కాలనీ, ఏప్రిల్ 13: నగరంలో రద్దీగా ఉండే బీచ్‌రోడ్డులో శనివారం మధ్యాహ్నం అందరూ చూస్తుండగా కిడ్నాప్ జరగడం కలకలం సృష్టించింది. కామత్ హోటల్ ఎదురుగా ఫుట్‌పాత్‌పై వాచీలు విక్రయిస్తుంటారు. అక్కడ సిల్వర్ కలర్ ఇండికా కారులో నుంచి ఓ వ్యక్తి దిగి వాచీలు చూస్తున్నారు. ఈలోగా ఆ కారు వెనుకే మరో కారు(స్విఫ్ట్ డిజైర్)లో వచ్చిన నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు...వాచీలు చూస్తున్న వ్యక్తిని బలవంతంగా తమ కారులోకి ఎక్కించుకుని అక్కడి నుంచి తీసుకుపోయారు. వాచీలు అమ్మే వ్యక్తి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. కిడ్నాప్ అయిన వ్యక్తి ఎక్కిన కారు డ్రైవర్ ఎం.వి.పి. స్టేషన్‌కు వెళ్లి కారులో ఉండిపోయిన ల్యాప్‌టాప్, సెల్ ఫోన్‌ను అప్పగించాడు. రుషికొండ రాడిసన్ బ్లూ వద్దకు వెళ్లడానికి సంపత్ వినాయక ఆలయం వద్ద కారు ఎక్కినట్టు డ్రైవర్ పేర్కొన్నాడు. దీంతో పోలీసులు ఉరుకులు పరుగులు పెట్టారు. ఎట్టకేలకు సదరు వ్యక్తిని పోలీసులు పట్టుకోగలిగినా, ముందు కిడ్నాప్, బంగారం దోచుకున్నారు అని చెప్పిన వ్యక్తి...ఆ తర్వాత అబ్బే అలాంటిదేమీ లేదన్నాడు. విశ్వసనీయ సమాచారం ప్రకారం...శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన వ్యక్తికి విశాఖలోని ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉంది. ఆమెను కలవడానికి శనివారం విశాఖ వచ్చాడు. మహిళ తాలూకా మనుషులు ఈ విషయం తెలుసుకుని, సంపత్ వినాయక్ ఆలయం నుంచి అతడిని వెంబడించారు. బీచ్‌రోడ్డులోని కామత్ హోటల్ వద్ద ఆగి వాచీలు చూస్తుండగా కిడ్నాప్ చేసి, అప్పుఘర్ వైపు తీసుకుపోయారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వాచీలు అమ్ముకునే వ్యక్తి పోలీసులకు సమాచారం అందించాడు. రంగంలోకి దిగిన పోలీసులు కిడ్నాప్ కాబడిన వ్యక్తిని, నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. ముందు తనను కిడ్నాప్ చేశారని, తన వద్ద ఉన్న బంగారం దోచుకున్నారని చెప్పిన వ్యక్తి, ఆ తర్వాత ప్లేటు మార్చాడు. అతడి వద్ద ఉన్న బంగారం సైతం రోల్డుగోల్డుదేనని పోలీసులు గుర్తించారు. వివాహేతర సంబంధం బయట పడుతుందనే కారణంతో ఫిర్యాదు చేసేందుకు వెనుకాడినట్టు తెలిసింది. దీంతో ఏం చేయాలో తెలియక పోలీసులు తలలు పట్టుకున్నారు. అయితే ఈ విషయం సంచలనంగా మారడంతో మహిళ భర్తతో పాటు మరో నలుగురిపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్టు ఎం.వి.పి.కాలనీ ఎస్.ఐ.శ్రీనివాసరావు తెలిపారు. ఇదిలావుండగా ఆరిలోవ స్టేషన్ పరిధిలో శ్రీకృష్ణాపురం వద్ద జరిగిన ఓ యువకుడి హత్య చేసిన కేసులో సైతం వివాహేతర సంబంధం కారణంగా ప్రాథమిక దర్యాప్తులో తేలినట్టు తెలిసింది.

హైస్కూళ్ల ప్లస్ అట్టర్ ఫ్లాప్

ఫలితాలు ఘోరం

- ఇంటర్మీడియట్ పరీక్షలకు 278 మంది హాజరు
- కేవలం 47 మంది మాత్రమే పాస్
- ఇంటర్, పాఠశాల విద్యాశాఖ మధ్య సమన్వయలోపమే కారణం
- హెచ్‌ఎంలు, పీజీటీల మధ్య ఆధిపత్య పోరు
- సవ్యంగా సాగని బోధన
- వచ్చే ఏడాది మరో మూడుచోట్ల హైస్కూలు ప్లస్ ప్రారంభానికి సిద్ధమైన ప్రభుత్వం



విశాఖపట్నం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి):

బాలికల కోసం ప్రత్యేకంగా రెండేళ్ల క్రితం వైసీపీ ప్రభుత్వం ప్రారంభించిన 'హైస్కూలు ప్లస్' విధానం ఆచరణలో విఫలమైంది. నగరంలోని ఆరుచోట్ల గల హైస్కూల్ ప్లస్ నుంచి ఈ ఏడాది ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు కలిపి 278 మంది పరీక్షలు రాయగా కేవలం 47 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. హైస్కూలు ప్లస్‌ల నిర్వహణ, పర్యవేక్షణలో పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యా శాఖ మధ్య సమన్వయం కుదరకపోవడం, ఆయా ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పీజీటీ టీచర్ల మధ్య ఆధిపత్య పోరు వంటి అనేక అంశాలు ఇంటర్ చదువుకునే బాలికలకు శాపంగా మారాయి.

జిల్లాలోని ఆరు జడ్పీ, మునిసిపల్ ఉన్నత పాఠశాలలు...సీతమ్మధార నెహ్రూ మునిసిపల్ ఉన్నత పాఠశాల, మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల, గంగవరం, గాజువాక, గోపాలపట్నం, రాంపురం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 2022-23 విద్యా సంవత్సరం నుంచి బాలికల కోసం హైస్కూలు ప్లస్ ప్రారంభించారు. రాంపురంలో 2023-24 సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించారు. గత ఏడాది ఆరుచోట్ల కలిపి 174 మంది బాలికలు పరీక్షలు రాయగా కేవలం ఏడుగురే ఉత్తీర్ణత సాధించారు. చదువులు సక్రమంగా సాగడం లేదని భావించిన 54 మంది బాలికలు టీసీలు తీసుకుని మరొకచోటకు వెళ్లిపోగా, మిగిలిన 120 మంది ప్రస్తుత విద్యా సంవత్సరంలో రెండో ఏడాది తరగతులకు హాజరయ్యారు. ప్రథమ ఏడాదిలో ఎక్కువమంది బాలికలు చేరే విధంగా ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో, డీఈవోలు చొరవ చూపడంతో మొత్తం 173 మంది చేరారు. తొలి ఏడాది ఆయా ఉన్నత పాఠశాలల్లో పీజీ అర్హత ఉన్న టీచర్లకు తరగతుల నిర్వహణ బాధ్యత అప్పగించిన విద్యా శాఖ, ప్రస్తుత ఏడాదిలో మాత్రం స్కూలు అసిస్టెంట్లుగా పనిచేసిన సీనియర్లను ... మిగతా 6వ పేజీలో

నిరాశాజనకంగా ఫలితాలు

గత విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ ఏడాది విద్యార్థులు మొత్తం 173 మంది ఉండగా వారిలో 167 మంది పరీక్షలు రాయగా 25 మంది (20.32 శాతం), సెకండ్ ఇయర్‌లో మొత్తం 120కి 111 మంది పరీక్షలు రాయగా 22 మంది (21.21 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ ఏడాది గంగవరంలో కేవలం ఎనిమిది మంది బాలికలే ఉండగా వారంతా పరీక్షలు రాయగా ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు. గాజువాకలో 51 మందికి కేవలం ఐదుగురు, రాంపురంలో 20 మందికి ఒకరు, మల్కాపురంలో ఎనిమిది మందికి ఒకరు, సీతమ్మధారంలో 26 మందికి నలుగురు, గోపాలపట్నంలో 54 మందికి తొమ్మిది మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరం...గాజువాకలో 43 మంది పరీక్షలు రాయగా తొమ్మిది మంది, గంగవరంలో 15 మందికి ఇద్దరు, మల్కాపురంలో 12 మందికి ముగ్గురు, సీతమ్మధారలో 14 మందికి ఐదుగురు, గోపాలపట్నంలో 27 మందికి ముగ్గురు మాత్రమే పాసయ్యారు.



గంగవరం పోర్టు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత

- లోపల వందలాది మంది ఉద్యోగుల ఆందోళన
- బయట నిర్వాసితులు, నిరుద్యోగుల బైఠాయింపు

గాజువాక, ఏప్రిల్ 13: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గంగవరం పోర్టు నిర్వాసిత ఉద్యోగులు చేపట్టిన ఆందోళన శనివారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పోర్టు లోపల సుమారు రెండు వందల మందికి పైగా కార్మికులు విధులు బహిష్కరించి బైఠాయించారు. అదే సమయంలో గంగవరం గ్రామానికి చెందిన పోర్టు నిర్వాసితులు, నిరుద్యోగులు ప్రధాన గేటు వద్దకు చేరుకుని రోడ్డుపై బైఠాయించారు. బయట ఉన్నవారు లోపలకు, లోపల ఉన్న వారు బయటకు రాకుండా పోర్టు యాజమాన్యం ప్రధాన గేటుకు తాళం వేయించింది. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వాసితులు, నిరుద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఎనిమిది నెలల క్రితం కూడా గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ భారీఎత్తున ఆందోళన చేశారు. ఆ సమయంలో పోర్టు యాజమాన్య ప్రతినిధులు ఆర్డీవో సమక్షంలో కార్మిక నాయకులతో చర్చలు జరిపారు. నాయకులు సంతృప్తి చెందకపోవడంతో కలెక్టర్ వద్దకు పంచాయితీ చేరింది. కలెక్టర్ సమక్షంలో చర్చలు జరిపారు. డిమాండ్‌లు పరిష్కారానికి యాజమాన్యం అంగీకారం తెలిపింది. అయితే ఇప్పటికీ సమస్యలు ... మిగతా 6వ పేజీలో

డిమాండ్లు..

- 36 వేలు జీతం ఇవ్వాలి
- కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి
- తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి
- మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉండి, కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలి.

తారెత్తిస్తున్న ఎండలు.. తడారిపోతున్న గొంతులు

- చలివేంద్రాల ఏర్పాటులో జీవీఎంసీ తాత్సారం
- తాగునీరు అందక అగచాట్లు
- నగరవాసులతోపాటు ఇతర ప్రాంతాల వారికీ అవస్థలు

మాధవధార, ఏప్రిల్ 13; ఈ ఏడాది గతంలో ఎన్నడూలేనంతగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు. ఈస్థితిలో ఇళ్లనుంచి బయటకు వస్తే నగరంలో గొంతు తడుపుకునేందుకు కానరాని దుస్థితి నెలకొంది. ఇంతగా ఎండలు విజృంభిస్తున్నా, జీవీఎంసీ నగరంలో చలి వేంద్రాల ఏర్పా టులో జాప్యం వహించడం విశేషం. దీంతో రోజూ నగరానికి వివిధ పనులపై వేలాదిమంది వస్తున్నవారు, ప్రయాణికులు చుక్కతాగునీటికి అగచాట్లు పడాల్సివస్తోంది. వేసవిప్రారంభమై ఇన్నిరోజులవుతున్నా, ప్రధాన కూడళ్లలో జీవీఎంసీ చలివేంద్రాల ఏర్పాటులో తాత్సారం వహిస్తుండంపై విమర్శలు తలెత్తుతున్నాయి. ఎండలు దంచేస్తున్నా, కొన్నిచోట్ల మాత్రమే చలివేంద్రాలను ప్రారంభిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో పెరిగిన జనాభాకు తగ్గట్టుగా జీవీఎంసీ ఎక్కడా స్వచ్ఛమైన నీరందించే ఏర్పాట్లు కానరావడంలేదు. కనీసం ఈ వేసవిలోనైనా చలివేంద్రాల ద్వారా దాహార్తిని తీర్చుతారంటే ఆ ప్రయత్నాలు తూతూ మంత్రంగా సాగుతున్నాయి. దీంతో జనాలు దాహార్తితో విలవిల్లాడుతున్నారు.



ఆర్‌అండ్‌బీ బస్టాప్ పక్కన పందిరి వేసి వదిలేసిన జీవీఎంసీ

స్వచ్ఛంద సంస్థలు, కాలనీ సంఘాల చొరవ

జీవీఎంసీ ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఎక్కడా చలివేంద్రాలు ఆరంభం కాలేదు. స్వచ్ఛంద సంస్థలు, కాలనీ సంఘాలు ముందుకు వచ్చి రోడ్లపై రాకపోకలు సాగించే వారికి దాహార్తి తీరుస్తున్నాయి. ఏప్రిల్ రెండవ వారం ముగుస్తున్నా, ఇంకా జీవీఎంసీ 49వవార్డు బర్మా క్యాంపు పరిసరాలు, 50వవార్డు బిర్లా జంక్షన్, 51వవార్డు ఆర్ అండ్‌బీ బస్టాపు ప్రాంతాల్లో తాటాకు పందిళ్లు మాత్రమే దర్శనం ఇస్తున్నాయి. జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధ్వర్యంలో ఏర్పాటు చేసే చలివేంద్రాలపై ఏటా సీఎం జగన్ ఫొటోతో పందిర్లు కనబడేవి. ఇపుడు మరి ఆ అవకాశం లేనందునేమో, ప్రజాప్రతినిధులు, జీవీఎంసీ అధికారులు చలివేంద్రాల ఏర్పాటుపై శ్రద్ధవహించడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చలివేంద్రాలతో పాటు హరిత షెల్టర్ల పేరిట గ్రీన్ మ్యాట్‌లు కట్టి బస్టాపుల వద్ద ఎండల్లో వేచి ఉండే వారికి కాస్త ఊరటగా గత ఏడాది వరకు టెంట్లు కల్పించారు. ఈ ఏడాది ఎన్నికల విధులు, నిధుల కొరతతో, కాంట్రాక్టు ప్రాతిపదికన ఏర్పాటు చేసే చలివేంద్రాలు ఇంకా ప్రారంభంకావడంలేదని తెలుస్తోంది. 50వవార్డు హైవే సర్వీసు రోడ్డులో సమీప వంశీనగర్ కాలనీ వాసులు భారీ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. డాక్ యార్డు ఎంప్లాయీస్ బృందంగా ఏర్పడి నగర వాసుల దాహార్తి తీర్చారు.



మాధవధార వంశీనగర్‌లో స్థానికులు ఏర్పాటుచేసిన చలివేంద్రం

ఓటు నమోదుకు నేడే తుదిగడువు

విశాఖపట్నం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి)

ఓటు నమోదుకు ఆదివారంతో గడువు ముగియనున్నది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు (ఫారం-6)ను సాయంత్రం వరకూ స్వీకరిస్తారు. ఈ ఏడాది జనవరి 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత ఓటు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో అవకాశం కల్పించారు. అయితే రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు ఈనెల 18న నోటిఫికేషన్ విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం వరకూ ఓటు నమోదుకు అవకాశం ఇచ్చారు. తుది జాబితా విడుదలైన తరువాత జిల్లాలో ఇప్పటివరకూ 54 వేల మంది కొత్తగా ఓటర్లుగా చేరారు. దీంతో జిల్లా ఓటర్ల సంఖ్య 19.95 లక్షలకు చేరింది. కాగా ఆదివారం సాయంత్రంలోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉంటే ఓటు హక్కు కల్పించనున్నారు. కొత్తగా పెట్టుకున్న దరఖాస్తుల మేరకు జిల్లాలో ఓటర్ల సంఖ్య ఈనెల 25వ తేదీ తరువాత తెలుస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఆస్తి పన్ను మరో 15% పెంపు

... 5వ పేజీ తరువాయి

కౌన్సిల్‌లో వైసీపీకి మెజారిటీ ఉండడంతో తీర్మానం ఆమోదం పొందింది. దీంతో 2021 రెండో అర్ధ సంవత్సరం నుంచే కొత్త ఆస్తిపన్ను చట్టం అమల్లోకి వచ్చింది. ఈ మేరకు 2021-22 సంవత్సరంలో రూ.450.42 కోట్లు ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా రూ.396.25 కోట్లు వసూలైంది. 2022-23 సంవత్సరంలో రూ.475.51 వసూలు లక్ష్యంగా పెట్టుకుంటే రూ.422.15 కోట్లు వసూలైంది. 2023-24 సంవత్సరంలో రూ.504.65 కోట్లు రాబట్టాలని లక్ష్యంగా పెట్టుకోగా రికార్డు స్థాయిలో రూ.460.12 కోట్లు వసూలైంది. ఇది అంతకుముందు సంవత్సరం వసూలైన ఆస్తి పన్నుతో పోల్చితే దాదాపు రూ.38 కోట్లు అధికం. అదే 2021-22 ఆర్థిక సంవత్సరంతో మాత్రం రెండేళ్లలో రూ.64 కోట్లు ప్రజలపై అదనపు భారం పడింది. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.535.16 కోట్లు వసూలు చేయాలని జీవీఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది. గత ఏడాది వసూలైన మొత్తంతో పోల్చితే తాజా ఆర్థిక సంవత్సరంలో ప్రజలపై రూ.75 కోట్లు అదనపు భారం మోపడానికి సిద్ధమైంది.

మరో 15 శాతం పెంచుతూ ఆన్‌లైన్‌లో నోటీసులు

2021-22 రెండో అర్ధ సంవత్సరం నుంచి ఆస్తి పన్ను పెంచుతూ వస్తున్న జీవీఎంసీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి మరో 15 శాతం వరకూ పెంచుతూ డిమాండ్ నోటీసులు సిద్ధం చేసింది. కొత్త విధానంలో ఇల్లు ఉన్న ప్రాంతంలో స్థలం ప్రభుత్వ ధరతోపాటు ఆ ఇంటిని నిర్మించడానికి అయ్యే వ్యయాన్ని లెక్కిస్తారు. మొత్తం విలువలో 0.12 శాతాన్ని ఆస్తి పన్నుగా చెల్లించాల్సి ఉంటుంది. ఇలా లెక్కిస్తే ప్రతి అసెస్‌మెంట్‌కు ఆస్తి పన్ను ఒకేసారి రెట్టింపు లేదా అంతకంటే ఎక్కువ కట్టాల్సి వస్తుంది. ఒకేసారి పన్ను రెట్టింపు మొత్తంలో కట్టాలని డిమాండ్ నోటీసు ఇస్తే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించింది. పెరిగిన ఆస్తి పన్నును ఒకేసారి కాకుండా ఏడాదికి 15 శాతానికి మించకుండా పెంచుకుంటూ వెళ్లాలని (కొత్త విధానంలో చెల్లించాల్సిన ఆస్తి పన్ను మొత్తానికి సమానమయ్యేంత వరకూ) నిర్ణయం తీసుకుంది. ఒకవేళ 2021-22 ఆర్థిక సంవత్సరం నాటికి చెల్లించే పన్నుకు కొత్త విధానంలో పెరిగే పన్నుకు వ్యత్యాసం పెద్దగా లేదనుకుంటే ఏటా ఐదు, పది శాతం చొప్పున మాత్రమే పెంచుతూ అధికారులు డిమాండ్ నోటీసులు సిద్ధం చేస్తున్నారు.

వైసీపీ అభ్యర్థుల్లో గుబులు

ఎన్నికలు ముందు ఆస్తి పన్ను పెంచుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడం తమ విజయావకాశాలను దెబ్బతీస్తుందని వైసీపీ అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఆస్తి పన్ను గత రెండేళ్ల నుంచి పెంచుతున్నప్పటికీ...ఇప్పుడు, ఎన్నికల సమయంలో మరోసారి ఆస్తిపన్ను పెంచుతూ డిమాండ్ నోటీసులు అందితే ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. నోటీసులు ప్రత్యక్షంగా జారీచేయడాన్ని అధికారులు తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. తద్వారా పన్ను ఎంత పెంచారనేది తెలుస్తుందని, ఇది కచ్చితంగా వ్యతిరేక అంశమేనని అభ్యర్థులు తమ సన్నిహితుల వద్ద వాపోతున్నారు.

కనకమహాలక్ష్మికి తులసీదళార్చన

పూర్ణామార్కెట్, ఏప్రిల్ 13: వన్‌టౌన్ బురుజుపేట కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం లో శనివారం తులసిదళార్చన ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఉభ య దాతల చేత అర్చకు లు సాం ప్రదాయ బద్ధంగా పూజ లు జరిపించారు. అమ్మవారిని తులసీదళాలతో అలంకరించారు. ప్రతీ శనివారం ఆల యంలో నిర్వహించే తులసిదళార్చన సేవల్లో పా ల్గొన దలచిన భక్తులు రూ. 1500 రుసుం చెల్లించాల్సిం చాల్సి ఉంటుందని ఆలయ అధికారులు వెల్లడించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



తులసీ దళార్చనలో అమ్మవారు

43వ వార్డులో విష్ణుకుమార్‌రాజు ప్రచారం

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 13: గ్రేటర్ 43వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు ఎన్నికల ప్రచారాన్ని శనివారం ఎనభై అడుగుల రోడ్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు, కార్యకర్తలు యాపిల్ పండ్లతో తయారుచేసిన గజమాలను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి అభ్యర్థులు గెలిపిస్తే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలుచేసే అవకాశం ఉంటుందన్నారు. వైసీపీ పాలనంతా అవినీతి, అక్రమాలతోనే కొనసాగుతోందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అక్కయ్యపాలెం మండల బీజేపీ అధ్యక్షురాలు మళ్ల లక్ష్మి, సీనియర్ నాయకులు రఘునాథ్, కొయిలాడ వెంకటేశ్, ఆవాల నా రాయణస్వామి, రఘునాథ్, యాగాటి ఆదిలక్ష్మి, ఈతలపాక సుజాత, గొలగాని సౌజన్య, అమ్మాజి, హర్షవల్లి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి 31వ వార్డు వైసీపీ నాయకులు

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 13: జీవీఎంసీ పరిధి 31వ వార్డు వైసీపీ నాయకులు ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసిన సంగతి విధితమే. వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన బత్తిన నవీన్‌కుమార్, వార్డు అధ్యక్షుడు బత్తిన నాగరాజు సమక్షంలో వార్డుకు చెందిన వైసీపీ నాయకులు శనివారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ, దక్షిణ నియోజకవర్గ నాయకులు సీతంరాజు సుధాకర్ వీరికి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనేరాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. దక్షిణ నియోజకవర్గంలో టీడీపీ పూర్వవైభవానికి కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీకి పుష్పగుచ్ఛమిస్తున్న పార్టీలో చేరిన నాయకులు

బాబ్జీని కలిసిన గాజువాక నాయకులు

విశాఖపట్నం: గాజువాక నియోజకవర్గ పరిధిలో పలువురు నాయకులపై ఉన్న సస్పెన్షన్‌ను టీడీపీ తొలగించింది. ఈ నేపథ్యంలో తిరిగి పార్టీలోనికి వచ్చిన నాయకులు లేళ్ల కోటేశ్వరరావు, కాకి గోవిందరెడ్డి, బొడ్డు పైడిరాజు తదితరులు శనివారం నగరంలో పార్టీ కార్యాలయానికి వచ్చి విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు గండిబాబ్జీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారంతా బాబ్జీని సత్కరించారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని వారందరికి బా బ్జీ సూచించారు.ఈకార్యక్రమంలోపార్టీ సీనియర్ నేత తొట్టెంపూడి హర్షవర్ధన ప్రసాద్, కర్రి ఈశ్వరరావు, బొడ్డు శివ, రమణ తదిత రులున్నారు.

కళారంగానికి ప్రాచుర్యం కల్పించాలి



నాటక కళాకారుడు డేవిడ్‌రాజుని సత్కరిస్తున్న సభ్యులు

మాధవధార, ఏప్రిల్ 13 ; మాదవధారలో శ్రీ సాయి కళా నికేతన్ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో శనివారం కళాకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు చౌదరి అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక నంది నాటక అవార్డు గ్రహీత డేవిడ్ రాజును ఘనంగా సత్కరించారు. పౌరాణిక కళాకారులు దాలినాయుడుని సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ తులాభారం పద్యనాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో స్థానికులు, కళా రంగ అభిమానులు హాజరయ్యారు. వేడుకలో ప్రముఖ న్యాయవాది వెంకటరమణ, జీవీఎంసీ అడిషనల్ కమిషనరు పి.నల్లనయ్య, కార్పొరేటర్ వి.ప్రసాద్ ఉన్నారు.

ఉత్సాహంగా రైల్వే అంతర్ శాఖల క్రీడలు

విశాఖపట్నం (స్పోర్ట్స్), ఏప్రిల్ 13: వాల్తేరు రైల్వే స్పోర్ట్స్ మేళాలో భాగంగా డివిజనల్ అంతర్ శాఖ క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శనివారం జరిగిన మహిళల వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో కమర్షియల్, పర్సనల్, డీఎల్ఎస్, ఇంజనీరింగ్, సీ అండ్‌డబ్ల్యూ ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో ఎస్.లక్ష్మి, పి.నాగమణి, ఎ.పుణ్యవతి, కె.నీలవేణి, కె.శారద వివిధ కేటగిరిలలో స్వర్ణ పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ పోటీలకు వాల్తేరు డివిజన్ సీనియర్ డీపీవో రంజన్ మహంతి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పతకాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్పోర్ట్స్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, వెయిట్ లిఫ్టింగ్ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ 'కాండ్రేగుల'కు అదనపు బాధ్యతలు

విశాఖపట్నం, ఏప్రిల్ 13: జిల్లాప్రధాన సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాండ్రేగుల జగదీశ్వరరావు విశాఖ రెండవ అదనపు జిల్లా కోర్టు పీపీగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈయన 2023 వరకు ఒకటవ అదనపు జిల్లా కోర్టు, మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం, ఎన్‌డీపీఎస్ ప్రత్యేక కోర్టుల ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. జగదీశ్వరరావు గత 26 ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. విశాఖ బార్ అసోసియేషన్ కోశాధికారిగా, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై స్ఫూర్తిదాయకమైన సేవలందించారు. అదనపు పీపీగా బాధ్యతలు చేపట్టడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఆదర్శనీయులు అంబేడ్కర్



విజేతలకు బహుమతులందజేస్తున్న ప్రొఫెసర్ అర్జున్

మద్దిపాలెం/ మురళీనగర్, ఏప్రిల్ 13: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రతిఒక్కరికీ ఆదర్శనీయులని ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ అసోసియేషన్ అధ్యక్షులు పీతల అర్జున్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా మాధవధారలో సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య వ్యవస్థాపకులు సనపల నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ దళితులు, అట్టడుగువర్గాల అభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిద న్నారు. విద్యార్థులు ఆయ ను స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని కోరారు. ఈకార్యక్ర మం లో 50,51 వార్డుల కార్పొరేటర్లు రొయ్యి వెంకటరమణ, వావిల పల్లి ప్రసాద్, అప్పన్న ప్రచార కమిటీ సభ్యులు సనపల ధనంజయస్వామి, ఎస్.రవికుమార్, పాతపట్నం రామ్మోహన్, కరిమిరెడ్డి శ్యామ్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో శ్యామ్‌సుందర్‌కు పతకాలు

విశాఖపట్నం (స్పోర్ట్స్), ఏప్రిల్ 13: అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ మీట్‌లో నగరానికి చెందిన బి.శ్యామ్ సుందర్ యాదవ్ రెండు స్వర్ణ, రజత పతకం సొంతం చేసుకున్నారు. నేపాల్‌లో జరిగిన ఈ మీట్ లో పురుషుల 72 ప్లస్ ఏళ్ల విభాగంలో శ్యామ్ ...100మీ., 200మీ. పరుగులో పసిడి పతకాలు కైవసం చేసుకోగా, షార్ట్‌పుట్‌లో రజత పత కం సాధించారు. ఇప్పటివరకు అనేక అంతర్జాతీయ, జాతీయ అథ్లెటిక్స్ మీట్‌లో పతకాల పంట పండిస్తున్న శ్యామ్‌సుందర్... వర్ధమాన, ఔత్సాహిక అథ్లెట్లకు స్ఫూర్తిగా నిలవడం విశేషం.



స్వర్ణపతకం అందుకుంటున్న శ్యామ్

27 నుంచి మ్యూజికల్ క్లబ్ సాంస్కృతిక పోటీలు

సీతమ్మధార, ఏప్రిల్ 13 : మిరాకిల్ మ్యూజికల్ క్లబ్ సారథ్యంలో ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా ఈనెల 27, 28 తేదీల్లో వివిధ అంశాలపై సాంస్కృతిక పోటీలు నిర్వహి ంచనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు మహ్మద్ షకీల్ తెలిపారు. ఈ మేరకు శనివారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 25వ తేదీలోగా 99664 85335 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంపీ రాజశేఖర్ పాల్గొన్నారు.

'జీవీఎంసీ యూసీడీ పీడీ పాపునాయుడును తొలగించాలి'

మహారాణిపేట, ఏప్రిల్ 13: జీవీఎంసీ ఈసీడీ పీడీ పాపనాయుడును విధుల నుంచి తొలగించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో టీడీపీ జిల్లా కార్య దర్శి పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలెక్టర్ ఎ. మల్లికార్జునను కలిసి వినతి పత్రమిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పీడీ పాపనాయుడు అధికార వైసీపీకి మద్దతుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈసందర్భంగా కలెక్టర్ స్పందిస్తు విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో నాయకులు పతివాడ గిరిధర్, దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ మల్లికార్జునకు వినతి ప త్రమిస్తున్న టీడీపీ నాయకులు

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి



సంఘీభావం తెలుపుతున్న పౌర సంఘాల నేతలు

మద్దిపాలెం, ఏప్రిల్ 13: ప్రజల పక్షాన పోరా డే ఇండియా కూటమి అభ్యర్థులనుగెలిపిం చాల ని పౌర ప్రజా సంఘాల నేతలు కోరారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అత్తిలి విమలకు మద్దతు గా శనివారం మద్దిపాలెంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీలు గత ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలు అమలుచేయలేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అత్తిలి విమల, విరసం ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ భూసి వెంకటరావు, పౌర ప్రజాసంఘాల వేదిక సమన్వయకర్త పి.చంద్రశేఖర్, ఐద్వా నాయకురాలు బొట్టా ఈశ్వరమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు సోడాదాసు సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మన్మధరావు, పాల్గొన్నారు.

గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత

... 5వ పేజీ తరువాయి

పరిష్కరించకపోవడంతో పోర్టు కార్మికులు మరోసారి ఆందోళనకు దిగారు. ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ వచ్చి కార్మిక నాయకులతో చర్చలు జరిపినప్పటికీ కార్మికుల వెనక్కి తగ్గలేదు. కలెక్టర్ సమక్షంలోనే చర్చలు జరగాలని డిమాండ్ చేశారు. కార్మికులు, నిర్వాసితుల ఆందోళనల నేపథ్యంలో పోర్టు ప్రధానగేటు పరిసర ప్రాంతాల్లో స్థానిక పోలీసులతో పాటు సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది భారీగా మోహరించారు.

కార్మికులు సంయమనం పాటించాలి: కలెక్టర్

మహారాణిపేట: గంగవరం పోర్టు కార్మికుల ఆందోళనపై శనివారం జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున చర్చలు నిర్వహించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున, సంయమనం పాటించాలని కార్మిక సంఘాల నాయకులకు సూచించారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లామని, వారు కొంత సమయం కోరారని కలెక్టర్ వివరించారు. అప్పటివరకూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని కార్మికులకు కోరారు. ఈ సమావేశంలో పోలీసు కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్, గంగవరం పోర్టు సీఈవో అమిత్ మాలిక్, డీసీపీ సత్తిబాబు, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాబోయ్... సెలవులో వెళ్లిపోవడం ఉత్తమం

... 5వ పేజీ తరువాయి

అనుకూలంగా పనులు చేయించుకుంటున్నారు. వైసీపీ సభలు, సమావేశాలకు మహిళలను తరలించేందుకు జీవీఎంసీ యూసీడీ అధికారులు, సిబ్బంది సేవలను వాడుకుంటున్నారు. అలాగే తాము ఓటర్లకు తాయిలాలు పంపిణీ చేస్తే చూసీచూడనట్టు వదిలేయాలంటూ పోలీసులు, ఎంసీసీ బృందాల్లో ఉన్న రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. వైసీపీ నేతలు చెప్పినట్టు వింటే ప్రతిపక్షాలు ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాయి. ఆధారాలను పత్రికలకు కూడా అందజేస్తుండడంతో కథనాలు ప్రచురితమైపోతున్నాయి. వీటి ఆధారంగా ఆయా అభియోగాలు, ఆరోపణలపై ఎన్నికల సంఘం విచారణకు ఆదేశిస్తోంది.

తాజాగా జీవీఎంసీలోని ఆర్పీలంతా తమ పరిధిలోని మహిళా సంఘాలకు సంబంధించిన వివరాలు, సభ్యుల కుటుంబ సభ్యుల వివరాలను అందజేయాలంటూ యూసీడీ విభాగంలోని కొంతమంది సీఓలు వాట్సాప్‌లో మెసేజ్‌తోపాటు ఎలా తిరిగి తమకు పంపించాలనేది తెలుపుతూ ఒక ఫార్మెట్‌ను పంపించారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితం కావడంతో ఎన్నికల సంఘం సూచన మేరకు జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా వ్యవహరించిన జీవీఎంసీ అదనపు కమిషనర్ విశ్వనాథన్ అభియోగాలు వాస్తవమేనని నిర్ధారిస్తూ నివేదిక అందజేయడంతో బాధ్యులుగా గుర్తించిన 17,18,19 వార్డుల సీఓలు తిరుమలరావు, నరసింహులు, ఎస్.వి.రమణలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ శనివారం ఆదేశాలు జారీచేశారు. వీరితోపాటు జోన్-3 ఏపీడీ దుర్గాప్రసాద్‌కు షోకాజ్ నోటీసు జారీచేస్తూ, ఎన్నికలకు సంబంధించిన విధుల నుంచి తొలగించారు. కొంతమంది ఆర్పీలను కూడా ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ వ్యవహారం ప్రభుత్వ అధికారులను కలవరపాటుకు గురిచేసింది. తమ ఇబ్బందుల గురించి వైసీపీ నేతలకు చెబితే 'ఏం పర్వాలేదు. మళ్లీ మనమే అధికారంలోకి వస్తాం. అన్నీ పరిష్కరించేసుకోవచ్చు. ఎన్నికల్లో మాకు సహకరించాల్సిందే తప్పదు' అంటూ బలవంతం చేస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఇటువంటి తరుణంలో ఏదోవిధంగా కొన్నాళ్లపాటు సెలవుపెట్టి వెళ్లిపోవడమే మంచిదని పలువురు ఉద్యోగులు భావిస్తున్నారు. ఇదే విషయాన్ని తమకు సన్నిహితులైన వారి వద్ద ప్రస్తావిస్తున్నారు.

హైస్కూళ్ల ప్లస్ అట్టర్‌ఫ్లాప్

... 5వ పేజీ తరువాయి

పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ)గా డిప్యూటేషన్‌పై నియమించింది. ప్రతి టీచరుకు బేసిక్ ఆధారంగా వచ్చే ఒక ఇంక్రిమెంటు ప్రతి నెలా ఇవ్వాలని విద్యా శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలో 71 మంది సీనియర్లు పీజీటీలుగా ఆరు హైస్కూలు ప్లస్‌లలో నియమితులయ్యారు. అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పనిచేసిన పలువురు టీచర్లు నగరంలో పనిచేయవచ్చునని హైస్కూలు ప్లస్‌లలో చేరిపోయారు తప్ప అంత సీరియస్‌గా తరగతుల బోధనలో మమేకం కాలేదన్న ఆరోపణలున్నాయి.

అన్ని అడ్డంకులే..

ఉన్నత పాఠశాలల్లో నాలుగు గదులు హైస్కూలు ప్లస్‌కు కేటాయించారు. పూర్తిగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి అజమాయిషీలో పీజీటీలు పనిచేయాలి. అయితే హెచ్‌ఎం, పీజీటీల మధ్య ఆధిపత్య పోరు సాగింది. దీనిపై విద్యాశాఖ దృష్టిసారించలేదు. హైస్కూలు ప్లస్‌లో ఇంటర్ తరగతులు ప్రవేశపెట్టినా అక్కడ పీజీటీలు మొత్తం పాఠశాల విద్యా శాఖ అజమాయిషీలో పనిచేస్తున్నారు. పాఠశాలలు కూడా పాఠశాల విద్య, మునిసిపల్ పరిపాలన శాఖకు చెందినవి. అయితే ఇంటర్ తరగతులకు సంబంధించి సిలబస్, పరీక్షలు మాత్రం ఇంటర్ బోర్డు, ఇంటర్ విద్యాశాఖ నిర్వహిస్తోంది. మొత్తం ఇంటర్ బోర్డు, పాఠశాల విద్యాశాఖ మధ్య సమన్వయం లేకపోవడం బోధనపై తీవ్ర ప్రభావం చూపింది. ఇంకా ఆరు హైస్కూలు ప్లస్‌లలో ఎంపీసీ, బైపీసీ విద్యార్థినులకు ఇంటర్ స్థాయిలో ప్రయోగశాలలు లేవు. సీనియర్ ఇంటర్ చదివే బాలికలు సమీపంలోని జూనియర్ కళాశాలలకు వెళ్లి అక్కడ లెక్చరర్లకు నామమాత్రం రుసుం చెల్లించి లేబొరేటరీల్లో ప్రయోగాలు చేశారు. కాగా పీజీటీలుగా 2023 జూన్‌లో చేరిన 71 మందికి ఇంటర్ విద్యా బోధనను అనుగుణంగా పునశ్చరణ తరగతులు నిర్వహించలేదు. ఈ విషయంలో ఇంటర్ విద్యా శాఖ చొరవ తీసుకోలేదు. ఇదిలావుండగా గత ఏడాది జూన్‌లో చేరిన పీజీటీలకు ఇప్పటివరకూ అదనపు ఇంక్రిమెంట్లు అందలేదు. ప్రతినెలా సగటున ఒక పీజీటీకి జీతానికి అదనంగా రూ.3 వేలు అందాలి. కానీ పరీక్ష ఫలితాలు వచ్చినా పీజీటీలకు ఇంక్రిమెంట్లు అందలేదు. శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో పరీక్ష తప్పిన బాలికలు మళ్లీ సప్లమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయడానికి స్పెషల్ తరగతులు నిర్వహించాలని విద్యా శాఖ తాజాగా ఆదేశించింది.

వచ్చే విద్యా సంవత్సరంలో మూడుచోట్ల హైస్కూలు ప్లస్

ఈ ఏడాది జూన్ నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరంలో జిల్లాలో కొత్తగా మరో మూడు ఉన్నత పాఠశాలల్లో హైస్కూలు ప్లస్‌లు ప్రారంభించనున్నారు. పద్మనాభం మండలం రెడ్డిపల్లి అగ్రహారం, గోపాలపట్నం మండలం హెచ్‌సీ వెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలు, నగరంలోని కురుపాం మార్కెట్ సమీపాన గల ఎంవీడీఎం ఉన్నత పాఠశాలలో బాలికల కోసం ఇంటర్ ప్రథమ ఏడాది తరగతులు ప్రారంభిస్తారు. ఈ మూడు ఉన్నత పాఠశాలల్లో చదువుకునే బాలికలకు అక్కడే ఇంటర్‌లో ప్రవేశాలు కల్పించేలా తల్లిదండ్రులను నచ్చజెప్పాలని హెచ్‌ఎంలకు విద్యా శాఖ ఆదేశించింది.



పడిపోయే స్థితికి చేరడంతో ఎన్ఎస్‌టీఎల్ మలుపులోని సర్వీసు రోడ్డులో తొలగించిన హెచ్చరిక బోర్డు

హెచ్చరిక బోర్డు లేక ఇబ్బందులు

ఎన్.ఎ.డి. జంక్షన్ ఏప్రిల్ 13: ఎన్ఏడీ ఫ్లైఓవర్ కిందకు భారీ వాహనాలు ప్రవేశించకుండా ఏర్పాటు చేసిన ఐరన్ పిల్లర్‌తో కూడిన హెచ్చరిక బోర్డు విరిగిపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఫ్లైఓవర్ అండర్ పాస్ వేలోకి గోపాలపట్నం నుంచి వచ్చే భారీ వాహనాలు సర్వీస్ రోడ్డులోంచి లోపలకు రాకుండా ఎన్ఎస్‌టీఎల్‌కు వెళ్లే మార్గం ఎదురుగా ఐరన్‌తో అటు, ఇటు స్తంభాలను పాతారు. అయితే నెల రోజుల కిందట ఓ వాహనం ఢీకొనడంతో ఈ ఐరన్ బీమ్ విరిగి పడిపోయే స్థితిలో ఉండడంతో ట్రాఫిక్ పోలీసులు దానిని తొలగించారు. దీంతో భారీ వాహనదారులు తెలియక ఈ మార్గంలో ప్రవేశించి ఫ్లైఓవర్ కింద వాకింగ్ ట్రాక్‌లు వద్ద ఇరుక్కుని.. మళ్లీ అతి కష్టం మీద వెనక్కి తిరగాల్సి వస్తోంది. దీంతో ఆ సమయంలో రాకపోకకు తీవ్ర అంతరాయం వాటిల్లుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ ప్రాంతంలోనైనా, బాజీ జంక్షన్ భాష్యం స్కూల్ ఎదురుగా ఉన్న సర్వీస్ రోడ్డులో ఐరన్ పిల్లర్స్‌తో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు, పలువురు వాహనదారులు కోరుతున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

అగనంపూడి, ఏప్రిల్ 13: దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఇన్ఫర్మేషన్ షేరింగ్ ఎనాలిసిస్ సెంటర్ (ఐఎస్ఏసీ) ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అంశంపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంనాకి ముఖ్యఅతిథిగా హాజరైన సంస్థ ప్రతినిధి ఆనంద్ నాయుడు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలు అధికమయ్యాయన్నారు. సాఫ్ట్‌వేర్ కంప్యూటర్ వినియోగం పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాలు నానాటికీ పెరిగిపోతున్నాయని, అందువల్ల అపరిచిత వ్యక్తుల మెసేజ్‌లు, ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం ఆనంద్‌నాయుడును కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల రెక్టార్ వి.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ జె.సుధాకర్, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మూగ జీవాల దాహార్తి తీర్చండి: జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, ఏప్రిల్ 13 : వేసవి నేపథ్యంలో పక్షులు, మూగజీవాల దాహార్తి తీర్చడాన్ని ప్రజలు సామాజిక బాధ్యతగా భావించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఎండలు విపరీతంగా ఉండడంతో పక్షులను, మూగజీవాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. ప్రతి ఇంటిపై, పరిసరాల్లో ప్రతిరోజూ నీటి తొట్టెలలో నీటిని, చిరుధాన్యాలను ఏర్పాటు చేసి వాటి దాహాన్ని, ఆకలి తీర్చాలని కోరారు. అలాగే అంతరించిపోతున్న పిచ్చుకల సంతతిని కాపాడుకునేందుకు నివాసిత పరిసరాల్లో పిచ్చుక గూళ్లు ఏర్పాటు చేసి, వాటి ఆహారం ఉంచాలని చెప్పారు. ఎండల తీవ్రత దృష్ట్యా వృద్ధులు, చిన్నపిల్లలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సీతారాముల కల్యాణానికి ఉడుపు రాట

పెందుర్తి-రూరల్, ఏప్రిల్ 13: మండలంలోని చింతలఅగ్రహారంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా శనివారం సీతారాముల ఉడుపు (పెళ్లి) రాట కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వేదపండితుడు ఎం.భాస్కరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ దాడి గోపి అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ కాళ్ల వరలక్ష్మి సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పి.వెంకటరమణ, ఆళ్ల తాతారావు, పి.అప్పారావు, మద్దాల శ్రీనివాసరావుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక ఉపాసకులు సురేశ్‌కుమార్ చేసిన సుందరకాండ ప్రవచనాలు అలరించాయి.

సినిమా గైడ్

- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** గోకుల్, శ్రీకన్య, మౌర్య (గోపాలపట్నం) హెవెన్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), దుర్గ (మధురవాడ)
- **లవ్ గురు :** శారద, సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక),
- **శ్రీరంగనీతులు** : కిన్నెర, శ్రీ నరసింహ (గోపాలపట్నం),
- **ది ఫ్యామిలీ స్టార్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), శ్రీకన్య-1, హెవెన్, సీతారామయ్య (పరవాడ), సప్తగిరి (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి),
- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి,
- **భరతనాట్యం :** రమాదేవి, లక్ష్మీకాంత్ (గాజువాక), తాతా (తగరపువలస), సుకన్య (గోపాలపట్నం)
- **ప్రేమలు :** వెంకటేశ్వర, లీలామహల్

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 18, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 26, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 30, బీరకాయలు 36, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 26, క్యాబేజీ 26, క్యారెట్ 30, దొండకాయలు 20, బంగాళదుంపలు 27, అరటికాయ (పెద్దది) 7, అల్లం (పాతది) 155, మునక్కాడలు (కిలో) 30, బరబాటి 26, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 28, దోసకాయలు 14, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 50, ఆగాకర 110, పొటల్స్ 68, కీరదోస 20, క్యాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 30, చిలగడదుంపలు 30, కంద 60, దేముడుచిక్కుడు 62, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 45, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 115
ఫారం ధర	-- 135
విత్ స్కిన్	-- 240
స్కిన్‌లెస్	-- 250

మరికొన్ని సిటీ వార్తలు | పేజీ Iలో..



సమావేశంలో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్



57వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆనంద్‌కుమార్, తదితరులు

గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలి

వైసీపీ శ్రేణులకు పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పిలుపు

మల్కాపురం, ఏప్రిల్ 13: ఎన్నికలకు మరో నెల రోజుల సమయం మాత్రమే ఉన్నందున వైసీపీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, మండలాధ్యక్షులు, గృహ సారథులు, కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు గెలుపే ధ్యేయంగా ప్రచారాన్ని ముమ్మరం చేయాలని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక కొత్తనక్కవానిపాలెంలోని వైసీపీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలకు ఎంత వరకు మేలు జరిగిందనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. తాను నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టాక చేసిన అభివృద్ధి, సొంత నిధులతో ఎంతమందికి పెన్షన్లు అందిస్తున్నది, తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ పరిశీలకుడు డాక్టర్ ఎస్‌కే రెహమాన్, మహిళా నాయకురాలు పేడాడ రమణకుమారి, కార్పొరేటర్లు, వార్డుల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో ఆనంద్ సోదరి రమాకుమారి..

గ్రేటర్ 60, 63వ వార్డుల్లో వైసీపీ 'పశ్చిమ' అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి, ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి ప్రచారం చేశారు. ఆమె ఓటర్లను కలిసి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించి ఆనంద్‌కుమార్ గెలుపునకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పుర్రె పూర్ణశ్రీ సురేశ్, పీవీ సురేశ్, నాయకులు రేవల సత్యనారాయణ, ఆడారి హరీశ్, జీవీఎల్ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

91వ వార్డులో 'ఆడారి' సతీమణి ప్రచారం

గోపాలపట్నం: రానున్న ఎన్నికల్లో వైసీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆనంద్‌కుమార్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీరాణిని గెలిపించాలని ఆడారి సతీమణి మాలతి విజ్ఞప్తి చేశారు. 91వ వార్డు పరిధి లక్ష్మీనగర్‌లో ఆమె ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడంతో ఆనంద్‌కుమార్‌కు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, పేడాడ రమణికుమారి, తదితరులు పాల్గొన్నారు.

57వ వార్డులో..

ఆర్పీపేట (కంచరపాలెం): గ్రేటర్ 57వార్డు పరిధి సిద్ధార్థనగర్‌లో ఆడారి ఆనంద్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. సిద్ధార్థనగర్, భవానీ గార్డెన్స్ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి తనకు ఒక్క అవకాశమిచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ, వైసీపీ నాయకుడు పల్లా ఎర్నికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చును ప్రత్యేక బ్యాంకు ఖాతా నుంచే చేయాలి



అభ్యర్థులు నామినేషన్ వేయడానికి ముందు రోజే కొత్త బ్యాంకు అకౌంట్ తెరవాలి

'పెందుర్తి' రిటర్నింగ్ అధికారి శేష శైలజ

పెందుర్తి, ఏప్రిల్ 13: అసెంబ్లీ అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చంతా కొత్తగా తెరిచే బ్యాంకు ఖాతా నుంచే చేయాలని పెందుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శేష శైలజ ఆదేశించారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నియమ, నిబంధనల గురించి వివరించారు. అభ్యర్థులు నామినేషన్ వేయడానికి ముందురోజు మాత్రమే కొత్త బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ఖర్చు పెట్టే ప్రతి రూపాయి ఈ అకౌంట్ నుంచే వెచ్చించాలన్నారు. ఖర్చుల వివరాలు ఈఆర్వో కార్యాలయం అందజేసే అకౌంట్ పుస్తకంలో ఆధారాలతో సహా నమోదు చేయాలని సూచించారు. ఈ ఖాతా వివరాలను ఎప్పటికప్పుడు తాము పరిశీలిస్తామన్నారు. వేరే వ్యక్తుల ఖాతా నుంచో, అభ్యర్థికి చెందిన వేరే ఖాతా నుంచో ఖర్చు పెట్టినట్టు నిర్ధారణ జరిగితే, సంబంధిత అభ్యర్థి ఎన్నికల్లో పోటీకి అనర్హులవుతారని ఆమె హెచ్చరించారు. అభ్యర్థులు ఎన్నికల వ్యయాన్ని ప్రతి మూడు రోజులకోసారి అధికారులకు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.40 లక్షలకు మించి ఎన్నికల ఖర్చు చేయకూడదని స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలు చేసే ఎమ్మెల్యే అభ్యర్థి రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీలైతే అందులో 50 శాతం రుసుం చెల్లించాలని శేష శైలజ తెలిపారు.

కొళాయిల ద్వారా బురద నీరు

గగ్గోలు పెడుతున్న పారిశ్రామిక ప్రాంత వాసులు



మల్కాపురం, ఏప్రిల్ 13: పారిశ్రామిక ప్రాంతంలో జీవీఎంసీ కొళాయిల ద్వారా బురద నీరు సరఫరా అవుతోంది. ఏడు వార్డుల పరిధిలోనూ ఈ నెలకొనడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. రోజూ వేకువజామున ఐదు గంటల నుంచి ఈ ప్రాంతంలో తాగునీటి సరఫరా విభాగం సిబ్బంది నీటిని సరఫరా చేస్తారు. ఆ సమయంలో చీకటిగా ఉండడంతో బురద నీటిని గుర్తించలేకపోతున్నామని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు పట్టుకుని ఇంటికి వెళ్లి చూసుకున్నాక బురద నీటిని చూసి ఏం చేయాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు. దీంతో తాము తాగునీటి కోసం అందుబాటులో ఉన్న బోరింగులపై ఆధారపడుతున్నామని పలువురు పేర్కొంటున్నారు.

కాగా మూడు రోజుల క్రితం నాతయ్యపాలెం వద్ద పైప్ లైను మరమ్మతులకు గురైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పైప్ లైన్‌లోకి బురద చేరి ఉంటుందని పలువురు, పలుచోట్ల తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడం, తదితర కారణాలతో బురద నీరు వస్తుందని మరికొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా కొండవాలు ప్రాంతాల్లో అయితే చాలా రోజులుగా బురద నీరే వస్తుందని వారు చెబుతున్నారు. అందువల్ల జీవీఎంసీ ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాజశేఖర్

కార్మికులకు అండగా ఇంటక్

యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 13: సంస్థ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమానికి ఉక్కు కర్మాగార యాజమాన్యం మరింత కృషి చేయలాని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ కోరారు. ప్లాంట్‌లో శనివారం జరిగిన ముఖ్య కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోయినప్పటికీ ఇప్పటివరకు ప్రగతిపథంలో నాణ్యమైన ఉత్పత్తులతో ముందుకు సాగుతుందన్నారు. సొంత గనులు కేటాయించి స్టీల్‌ప్లాంట్‌కు సహకారాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో ఇంటక్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్లాంట్‌ను రక్షించుకునేందుకు ఎలాంటి పోరాటాలకైనా తాము సిద్ధమన్నారు. ప్లాంట్ కోసం త్యాగం చేసిన ఉక్కు నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయపరంగా రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలన్నారు. వేతన సవరణ చేపట్టాలని, ప్రతినెలా సకాలంలో జీతాలు ఇవ్వాలన్నారు. ఈ నెల 16న ఈడీ (వర్క్స్) కార్యాలయం వద్ద చేపట్టనున్న ధర్నాలో భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొనవలసిందిగా రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో ఇంటక్ వ ప్లాంట్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, బి.గోపాలరాజు, జి.ప్రభాకర్‌రెడ్డి, కొమ్ము ప్రసాద్, ఎస్ఏ.నాయుడు, డి.మోహన్, మంత్రి గోపినారాయణ, పీవీ.నగేష్, గంగవరం గోపి, తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కు యాజమాన్యం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి'

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 13: ఉక్కు కాంట్రాక్టు కార్మికులకు యాజమాన్యం గతంలో ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేర్చాలని అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్లాంట్‌లో శనివారం జరిగిన అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గతంలో చేసిన నిరవధిక సమ్మె సమయంలో యాజమాన్యం సమస్యలు పరిష్కరించేందుకు హామీ ఇచ్చినా కార్యరూపం దాల్చలేదన్నారు. అందువల్ల తక్షణమే యాజమాన్యం స్పందించాలని, లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మంత్రి రవి, బొడ్డ గోవింద్, పిట్టా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం సాయంత్రం గాజువాకలో జరగనున్న చంద్రబాబు నాయుడు ప్రజాగళం సభ స్థలిని పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు పల్లా శ్రీనివాసరావు, గండి బాబ్జీ, తదితరులు



గాజువాకలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

కూటమి విజయం చారిత్రక అవసరం

టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

గాజువాక, ఏప్రిల్ 13: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే కూటమి విజయం చారిత్రక అవసరమని టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో నాశనమైన రాష్ట్రానికి మంచిరోజులు రావాలంటే కూటమి విజయం సాధించాలన్నారు. వైసీపీ అధికారంలో వచ్చాక ఏ ఒక్క పరిశ్రమ రాలేదని, ఉన్న పరిశ్రమలు వెనక్కి తరలిపోవడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని అవినీతి మన రాష్ట్రంలో వైసీపీ హయాంలో జరిగిందన్నారు. గంగవరం పోర్టు కార్మికుల ఉద్యమానికి కూటమి మద్దతుగా నిలుస్తుందన్నారు. జనసేన గాజువాక ఇన్‌చార్జి కోన తాతారావు మాట్లాడుతూ కూటమి విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్రం బాగు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు బొండా జగన్, పల్లా శ్రీనివాస్, గందం శ్రీనివాస్, దల్లి గోవిందరెడ్డి, నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, గందం వెంకటరావు, నల్లూరు సూర్యనారాయణ, గోమాడ వాసు, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణే ధ్యేయం: 'పల్లా'

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, నిర్వాసితులకు న్యాయం చేయడమే తన ధ్యేయమని టీడీపీ 'గాజువాక' అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. 87వ వార్డులో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కూటమి ధ్యేయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్, జనసేన పీఏసీ సభ్యుడు కోన తాతారావు, నాయకులు ఎస్.కనకరాజు, ఎస్ఎస్ విజయరామరాజు, రాజన్‌రాజు, డీవీ అప్పారావు, సత్తిబాబు, పెంటారావు, తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న పాల్తేటి పెంటారావు

ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని నిలిపివేయాలి: దళిత నేత పెంటారావు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 13: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ తక్షణమే నిలుపుదల చేయాలని దళిత నేత పాల్తేటి పెంటారావు కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 1,157వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరానికి హాజరై కార్మికులకు సంఘీభావం తెలిపిన అనంతరం పెంటారావు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల మోదీ పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పెదగంట్యాడ, ఏప్రిల్ 13: జీవీఎంసీ 65వ వార్డు పరిధి వెంకటాద్రి కొండపై ఉన్న వేంకటేశ్వరాలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం జరిగిన పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్న సమారాధన చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల, కమిటీ సభ్యులు డి రామకృష్ణ, పి.రామారావు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ఆటోనగర్ డీ-బ్లాక్‌లో అగ్ని ప్రమాదం

వ్యర్థ పదార్థాలకు నిప్పు పెట్టిన ఆకతాయిలు

భరించరాని దుర్వాసనతో ఇబ్బందులు పడిన స్థానికులు

ఆటోనగర్, ఏప్రిల్ 13: జీవీఎంసీ 71 వార్డు పరిధిలోని ఆటోనగర్ డీ-బ్లాక్ వద్ద శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కొంతమంది ఆకతాయిలు సమీపంలోని వ్యర్థాలకు నిప్పు పెట్టారు. చిన్నగా మొదలైన మంటలు కాస్త తీవ్ర రూపం దాల్చి చుట్టుపక్కలకు వ్యాపించడంతో దట్టమైన పొగ అలుముకుంది. వ్యర్థ పదార్థాలతో పాటు ప్లాస్టిక్ సామగ్రి దగ్ధమవ్వడంతో భరించలేని దుర్వాసనతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎప్పటికప్పుడు ఇక్కడి వ్యర్థాలను ఆకతాయిలు తగులబెడుతుండడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాలతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఏపీఐఐసీ, ఐలా అధికారులు నాటిన మొక్కలు కూడా కాలిపోతున్నాయని వాపోతున్నారు. కాగా అగ్ని ప్రమాదం జరిగినట్టు తెలుసుకున్న వెంటనే ఏపీఐఐసీ ఐలా కమిషనర్ కె.జయచంద్ర ఆటోనగర్‌లోని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఆటోనగర్ ప్రాంతంలో పలు పరిశ్రమలకు సంబంధించిన వ్యర్థాలు పేరుకుపోతున్నా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఐలా పాలక మండలి సభ్యులు స్పందించి పర్యావరణానికి హాని కలిగిస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరిన డ్రైనేజీ



కాలువ గట్లు విరిగిపోయిన దృశ్యం

పెదగంట్యాడ, ఏప్రిల్ 13: బాలచెరువు రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. బీసీ రోడ్డులోని దయాళ్‌నగర్ నుంచి పెదగంట్యాడ వరకు ఉన్న మురుగు కాలువ గట్లు పూర్తిగా విరిగి పోయాయి. ఇటీవల ఇక్కడి రోడ్డును ఆధునీకరించిన జీవీఎంసీ అధికారులు ఈ డ్రైనేజీ గురించి పట్టించుకోలేదు. గాజువాక మునిసిపాలిగా ఉన్న సమయంలో రోడ్డు పక్కన తాత్కాలిక డ్రైనేజీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత గాజువాక మునిసిపాలిటీ జీవీఎంసీలో విలీనమయ్యాక ఈ డ్రైనేజీ బాగోగుల గురించి పట్టించుకునే నాథులే కరువయ్యారు. దీంతో డ్రైనేజీకి ఇరుపక్కలా ఉన్న గట్లు విరిగిపోయి కాలువలోనే పడిపోయాయి. దీంతో మురుగు నీరు ఈ కాలువ నుంచి సజావుగా దిగువ ప్రాంతానికి వెళ్లడం లేదు. దయాళ్‌నగర్ కాలనీకి చెందిన వాడుక నీరంతా ఈ డ్రైనేజీ నుంచే దిగువ ప్రాంతానికి ప్రవహించాల్సి ఉంటుంది. రోజుల తరబడి మురుగు తిష్ట వేయడంతో తీవ్ర దుర్వాసనతో సతమతం అవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు దోమలు విజృంభిస్తున్నాయని, దీనివల్ల ఎక్కడ జ్వరాలు ప్రబలుతాయోనని భయందోళన చెందుతున్నామని వాపోతున్నారు. అందువల్ల జీవీఎంసీ అధికారులు, పాలకులు స్పందించి డ్రైనేజీని ఆధునీకరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

విమాన్‌నగర్‌లో నిరంతరాయంగా వెలుగుతున్న వీధి దీపాలు



ఎన్.ఎ.డి. జంక్షన్, ఏప్రిల్ 13: జీవీఎంసీ 90వ వార్డు పరిధి విమాన్‌నగర్ తొమ్మిదో లైన్ పరిసర ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు నిరంతరాయంగా వెలుగుతూనే ఉన్నాయి. ఈ కాలనీలో ఉన్న సుమారు ఇరవై వీధి దీపాలు పగలు, రాత్రి వెలుగుతునే ఉన్నా సంబంధిత సిబ్బంది తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో విమాన్‌నగర్‌లో తరచూ ఈ సమస్య నెలకొంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. వీధి లైట్లు నిరంతరాయంగా వెలుగుతున్నాయని పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టి రాత్రిపూట మాత్రమే వీధి లైట్లు వెలిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరు

హెచ్ఎంఎస్ స్టీల్‌ప్లాంట్ ప్రధాన కార్యదర్శి జి.గణపతిరెడ్డి

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 13: కార్మిక సమస్యలు పరిష్కారానికి యూనియన్ తరఫున రాజీ లేని పోరాటాలు చేస్తున్నామని హెచ్ఎంఎస్ స్టీల్‌ప్లాంట్ ప్రధాన కార్యదర్శి జి.గణపతిరెడ్డి అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం మరిన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా కార్మిక సమస్యల పరిష్కారానికి తాము తొలి ప్రాధన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. విధి నిర్వహణలో కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, ఉత్పత్తిని మరింత పెంచేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు దొమ్మేటి అప్పారావు, నాయకులు అమ్మోరు, కొన రమణ, సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం

ఆర్పీపేట (కంచరపాలెం), ఏప్రిల్ 13: క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని వైసీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 56వ వార్డు పరిధి మేహాద్రిపేటలో శనివారం జరిగిన సివిలియన్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై జగన్నాథ్ క్రికెట్ కప్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం విధుల్లో ఉండే ఉద్యోగులకు ఇటువంటి క్రీడలు ఆటవిడుపుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆడారి శ్రీనివాసరావు, పల్లా ఎర్నికుమార్, పీవీ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు రావాలంటూ ఇంటింటా ప్రచారం

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 13: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆదివారం గాజువాకలో జరగనున్న ప్రజాగళం సభకు రానున్నందున ప్రజలంతా ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరుతూ టీడీపీ నాయకురాలు అడుసుమల్లి దీప్తి శనివారం టౌన్‌షిప్‌లో ఇంటింటికీ వెళ్లి ఆహ్వానించారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రజాగళం సభను విజయవంతం చేయాలని కోరారు.

విద్యతోనే సామాజిక సాధికారత

వెంకోజీపాలెం, ఏప్రిల్ 13: విద్యతోనే సామాజిక సాధికారత సాధ్యమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఏయూలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ శోధ్ పీఠ్, ఉన్నతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్, రేడియంట్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సంయుక్తంగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సును శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశం ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి సాధించాలని అంబేడ్కర్ కోరుకునేవారన్నారు. గ్రామీణ భారతావనిని అనుసంధానం చేయడానికి డిజిటల్ ఇండియా వారధిగా నిలుస్తోందని పేర్కొన్నారు.

తారెత్తిస్తున్న ఎండలు.. తడారిపోతున్న గొంతులు

- చలివేంద్రాల ఏర్పాటులో జీవీఎంసీ తాత్సారం
- తాగునీరు అందక అగచాట్లు
- నగరవాసులతోపాటు ఇతర ప్రాంతాల వారికీ అవస్థలు


ఆర్అండ్‌బీ బస్టాప్ పక్కన పందిరి వేసి వదిలేసిన జీవీఎంసీ



మాధవధార వంశీనగర్‌లో స్థానికులు ఏర్పాటుచేసిన చలివేంద్రం

మాధవధార, ఏప్రిల్ 13; ఈ ఏడాది గతంలో ఎన్నడూలేనంతగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు. ఈస్థితిలో ఇళ్లనుంచి బయటకు వస్తే నగరంలో గొంతు తడుపుకునేందుకు కానరాని దుస్థితి నెల కొంది. ఇంతగా ఎండలు విజృంభిస్తున్నా, జీవీఎంసీ నగరంలో చలి వేంద్రాల ఏర్పా టులో జాప్యం వహించడం విశేషం. దీంతో రోజూ నగరానికి వివిధ ప నులపై వేలాదిమంది వస్తున్నవారు, ప్రయాణికులు చుక్కతాగునీటికి అగచాట్లు పడాల్సివస్తోంది. వేసవిప్రారంభమై ఇన్నిరోజులవుతున్నా, ప్రధాన కూడళ్లలో జీవీఎంసీ చలివేంద్రాల ఏర్పాటులో తాత్సారం వహిస్తుండంపై విమర్శలు తలెత్తుతున్నాయి. ఎండలు దంచేస్తున్నా, కొన్నిచోట్ల మాత్రమే చలివేంద్రాలను ప్రారంభిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. నగరంలో పెరిగిన జనాభాకు తగ్గట్టుగా జీవీఎంసీ ఎక్కడా స్వచ్ఛమైన నీరందించే ఏర్పాట్లు కానరావడంలేదు. కనీసం ఈ వేసవిలోనైనా చలివేంద్రా ల ద్వారా దాహార్తిని తీర్చుతారంటే ఆ ప్రయత్నాలు తూతూ మంత్రంగా సాగుతున్నాయి. దీంతో జనాలు దాహార్తితో విలవిల్లాడుతున్నారు.

స్వచ్ఛంద సంస్థలు, కాలనీ సంఘాల చొరవ

జీవీఎంసీ ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఎక్కడా చలివేం ద్రాలు ఆరంభం కాలేదు. స్వచ్ఛంద సంస్థలు, కాలనీ సంఘాలు ముందుకు వచ్చి రోడ్లపై రాకపోకలు సాగించే వారికి దాహార్తి తీరుస్తున్నాయి. ఏప్రిల్ రెండవ వారం ముగుస్తున్నా, ఇంకా జీవీఎంసీ 49వవార్డు బర్మా క్యాంపు పరి సరాలు, 50వవార్డు బిర్లా జంక్షన్, 51వవార్డు ఆర్ అండ్‌వీ బస్టాపు ప్రాంతా ల్లో తాటాకు పందిళ్లు మాత్రమే దర్శనం ఇస్తున్నాయి. జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అద్వర్యంలో ఏర్పాటు చేసే చలివేంద్రాలపై ఏటా సీఎం జగన్ ఫొటోతో పందిర్లు కనబడేవి. ఇపుడు మరి ఆ అవకాశం లేనందునేమో, ప్రజాప్రతినిధులు, జీవీఎంసీ అధికారులు చలివేంద్రాల ఏర్పాటుపై శ్రద్ధవహిం చడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చలివేంద్రాలతో పాటు హరిత షెల్ట ర్ల పేరిట గ్రీన్ మ్యాట్‌లు కట్టి బస్టాపుల వద్ద ఎండల్లో వేచి ఉండే వారికి కా స్త ఊరటగా గత ఏడాది వరకు టెంట్లు కల్పించారు. ఈ ఏడాది ఎన్నికల విధులు, నిధుల కొరతతో, కాంట్రాక్టు ప్రాతిపదికన ఏర్పాటు చేసే చలివేంద్రా లు ఇంకా ప్రారంభంకావడంలేదని తెలుస్తోంది. 50వవార్డు హైవే సర్వీసు రోడ్డులో సమీప వంశీనగర్ కాలనీ వాసులు భారీ మజ్జిగ చలివేంద్రం ఏర్పా టు చేశారు. డాక్ యార్డు ఎంప్లాయీస్ బృందంగా ఏర్పడి నగర వాసుల దా హార్తి తీర్చారు.

కనకమహాలక్ష్మికి తులసీదళార్చన


తులసీ దళార్చనలో అమ్మవారు

పూర్ణామార్కెట్, ఏప్రిల్ 13: వన్‌టౌన్ బురుజుపేట కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం లో శనివారం తులసిదళార్చన ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఉభ య దాతల చేత అర్చకు లు సాం ప్రదా య బద్ధంగా పూజ లు జరిపించారు. అమ్మవా రిని తులసీదళాలతో అలంకరించారు. ప్రతీ శనివారం ఆల యంలో నిర్వహించే తులసిద ళార్చన సేవల్లో పా ల్గొన దలచిన భక్తులు రూ. 1500 రుసుం చెల్లించాల్సించాల్సి ఉంటుందని ఆలయ అధికారులు వెల్లడించారు. అధిక సంఖ్య లో భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సహాయ కార్యని ర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు. సిబ్బంది పాల్గొన్నారు.

43వ వార్డులో విష్ణుకుమార్‌రాజు ప్రచారం

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 13: గ్రేటర్ 43వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణు కుమార్‌రాజు ఎన్నికల ప్రచారాన్ని శనివారం ఎనభై అడుగుల రోడ్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు, కార్యకర్తలు యాపిల్ పండ్లతో తయారుచేసిన గజమాలను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి అభ్యర్థులు గెలిపిస్తే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలుచేసే అవకాశం ఉంటుందన్నారు. వైసీపీ పాలనంతా అవినీతి, అక్రమాలతోనే కొనసాగుతోందన్నారు. ఇలాంటి ప్రభుత్వా నికి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అక్కయ్య పాలెం మండల బీజేపీ అధ్యక్షురాలు మళ్ల లక్ష్మి, సీనియర్ నాయకులు రఘునాథ్, కొయిలాడ వెంకటేశ్, ఆవాల నా రాయణస్వామి, రఘునాథ్, యాగాటి ఆదిలక్ష్మి, ఈతలపాక సుజాత, గొలగాని సౌజన్య, అమ్మాజి, హర్షవల్లి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి 31వ వార్డు వైసీపీ నాయకులు


టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీకి పుష్పగుచ్ఛమిస్తున్న పార్టీలో చేరిన నాయకులు

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 13: జీవీఎంసీ పరిధి 31వ వార్డు వైసీపీ నాయకులు ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసిన సంగతి విధితమే. వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన బత్తిన నవీన్‌కుమార్, వార్డు అధ్యక్షుడు బత్తిన నాగరాజు సమక్షంలో వార్డుకు చెందిన వైసీపీ నాయ కులు శనివారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షు డు గండిబాబ్జీ, దక్షిణ నియోజకవర్గ నాయకులు సీతంరాజు సుధాకర్ వీరికి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనేరాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. దక్షిణ నియోజకవర్గంలో టీడీపీ పూర్వవైభవానికి కృషి చేస్తామన్నారు.కార్యక్ర మంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబ్జీని కలిసిన గాజువాక నాయకులు

విశాఖపట్నం: గాజువాక నియోజకవర్గ పరిధిలో పలువురు నా యకులపై ఉన్న సస్పెన్షన్‌ను టీడీపీ తొలగించింది. ఈ నేపథ్యంలో తిరిగి పార్టీలోనికి వచ్చిన నాయకులు లేళ్ల కోటేశ్వరరావు, కాకి గోవిం దరెడ్డి, బొడ్డు పైడిరాజు తదితరులు శనివారం నగరంలో పార్టీ కార్యాల యానికి వచ్చి విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు గండిబాబ్జీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారంతా బాబ్జీని సత్క రించారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని వారందరికి బా బ్జీ సూచించారు.ఈకార్యక్రమంలోపార్టీ సీనియర్ నేత తొట్టెంపూడి హర్ష వర్ధన ప్రసాద్, కర్రి ఈశ్వరరావు, బొడ్డు శివ, రమణ తదిత రులున్నారు.

కళారంగానికి ప్రాచుర్యం కల్పించాలి


నాటక కళాకారుడు డేవిడ్‌రాజుని సత్కరిస్తున్న సభ్యులు

మాధవధార, ఏప్రిల్ 13 ; మాధవధారలో శ్రీ సాయి కళా నికేతన్ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో శనివారం కళాకారు లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు చౌదరి అప్పారావు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రా ష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక నంది నాటక అవార్డు గ్రహీత దేవి డ్ రాజును ఘనంగా సత్కరించారు. పౌరాణిక కళాకారులు దాలినాయుడుని సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ తు లాభారం పద్యనాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో స్థాని కులు, కళా రంగ అభిమానులు హాజరయ్యారు. వేడుకలో ప్రముఖ న్యాయవాది వెంకటరమణ, జీవీఎంసీ అడిషనల్ క మిషనరు పి.నల్లనయ్య, కార్పొరేటర్ వి.ప్రసాద్ ఉన్నారు.

ఉత్సాహంగా రైల్వే అంతర్ శాఖల క్రీడలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 13: వాల్తేరు రైల్వే స్పోర్ట్సు మేళాలో భాగంగా డివిజనల్ అంతర్ శాఖ క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శనివారం జరిగిన మహిళల వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో కమర్షి యల్, పర్సనల్, డీఎల్ఎస్, ఇంజనీరింగ్, సీ అండబ్ల్యూ ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో ఎస్.లక్ష్మి, పి.నాగ మణి, ఎ.పుణ్యవతి, కె.నీలవేణి, కె.శారద వివిధ కేటగిరిలలో స్వర్ణ పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ పోటీలకు వాల్తేరు డివిజన్ సీనియర్ డీపీవో రంజన్ మహంతి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పతకాలు అందజేసి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్పోర్ట్సు ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, వెయిట్ లిఫ్టింగ్ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ 'కాండ్రేగుల'కు అదనపు బాధ్యతలు

విశాఖపట్నం, ఏప్రిల్ 13: జిల్లాప్రధాన సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాండ్రేగుల జగదీశ్వరరావు విశాఖ రెండవ అదనపు జిల్లా కోర్టు పీపీగా అద నపు బాధ్యతలు చేపట్టారు. ఈయన 2023 వరకు ఒకటవ అదనపు జిల్లా కో ర్టు, మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం, ఎన్‌డీపీఎస్ ప్రత్యేక కోర్టుల ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. జగదీశ్వరరావు గత 26 ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. విశాఖ బార్ అసోసి యేషన్ కోశాధికారిగా, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై స్ఫూర్తిదాయకమైన సేవ లందించారు. అదనపు పీపీగా బాధ్యతలు చేపట్టడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఆదర్శనీయులు అంబేడ్కర్


విజేతలకు బహుమతులందజేస్తున్న ప్రొఫెసర్ అర్జున్

మర్రిపాలెం/ మురళీనగర్, ఏప్రిల్ 13: రాజ్యాంగ ని ర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రతిఒక్కరికీ ఆదర్శనీయులని ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ అసోసి యేషన్ అధ్యక్షులు పీతల అర్జున్ అన్నారు. అంబేడ్కర్ జయం తి సందర్భంగా మాధవధారలో సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య వ్యవస్థాపకులు సనపల నారాయణస్వామి ఆధ్వర్యం లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మా ట్లాడారు. అంబేడ్కర్ దళితులు, అట్టడుగువర్గాల అభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిద న్నారు. విద్యార్థులు ఆయ ను స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని కోరారు. ఈకార్యక్ర మం లో 50,51 వార్డుల కార్పొరేటర్లు రొయ్యి వెంకటరమణ, వావిల పల్లి ప్రసాద్, అప్పన్న ప్రచార కమిటీ సభ్యులు సనపల ధనంజ యస్వామి, ఎస్.రవికుమార్, పాతపట్నం రామ్మోహన్, కరిమిరెడ్డి శ్యామ్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో శ్యామ్‌సుందర్‌కు పతకాలు


స్వర్ణపతకం అందుకుంటున్న శ్యామ్

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 13: అంత ర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ మీట్‌లో న గరానికి చెందిన బి.శ్యామ్ సుందర్ యాదవ్ రెండు స్వర్ణ, రజత పతకం సొం తం చేసుకున్నారు. నేపా ల్‌లో జరిగిన ఈ మీట్ లో పురుషుల 72 ప్లస్ ఏళ్ల వి భాగంలో శ్యామ్ ..100మీ., 200మీ. పరుగులో పసిడి పతకా లు కైవసం చేసుకోగా, షార్ట్‌పుట్‌లో రజత పత కం సాధించారు. ఇప్పటివరకు అనేక అంతర్జాతీయ, జాతీయ అథ్లెటిక్స్ మీట్‌లో పతకాల పంట పండిస్తున్న శ్యామ్‌సుందర్.. వర్ధమాన, ఔత్సాహిక అథ్లెట్లకు స్ఫూర్తిగా నిలవడం విశేషం.

27 నుంచి మ్యూజికల్ క్లబ్ సాంస్కృతిక పోటీలు

సీతమ్మధార, ఏప్రిల్ 13 : మిరాకిల్ మ్యూజికల్ క్లబ్ సారథ్యంలో ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా ఈనెల 27, 28 తేదీల్లో వివిధ అంశాలపై సాంస్కృతిక పోటీలు నిర్వహిం చనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు మహ్మద్ షకీల్ తెలిపారు. ఈ మేరకు శనివారం పోస్టర్లు ఆవి ష్కరించారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 25వ తేదీలోగా 99664 85335 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్ పాల్గొన్నారు.

'జీవీఎంసీ యూసీడీ పీడీ పాపునాయుడును తొలగించాలి'


కలెక్టర్ మల్లికార్జునకు వినతి ప త్రమిస్తున్న టీడీపీ నాయకులు

మహారాణిపేట, ఏప్రిల్ 13: జీవీఎంసీ ఈసీడీ పీడీ పాప నాయుడును విధుల నుంచి తొలగించాలని తెలుగుదేశం పార్టీ డిమాం డ్ చేసింది. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో టీడీపీ జిల్లా కార్య దర్శి పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలెక్టర్ ఎ. మల్లికార్జునను కలి సి వినతి పత్రమిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పీడీ పాప నాయుడు అధికార వైసీపీకి మద్దతుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈసందర్భంగా కలెక్టర్ స్పందిస్తు విచారణ జరిపి తగు చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో నాయకులు పతివాడ గిరిధర్, దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి


సంఘీభావం తెలుపుతున్న పౌర సంఘాల నేతలు

మర్రిపాలెం, ఏప్రిల్ 13: ప్రజల పక్షాన పోరా డే ఇండియా కూటమి అభ్యర్థులనుగెలిపిం చాల ని పౌర ప్రజా సంఘాల నేతలు కోరారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తు న్న అత్తిలి విమలకు మద్దతు గా శనివారం మర్రిపాలెంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మా ట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీలు గత ఎన్నిక సమ యంలో ఇచ్చిన హామీలు అమలుచేయలేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అత్తిలి విమల, విరసం ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ భూసి వెంకటరావు, పౌర ప్రజాసంఘాల వేదిక సమన్వయకర్త పి.చంద్ర శేఖర్, ఐద్వా నాయకురాలు బొట్టా ఈశ్వరమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు సోడాదాసు సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మన్మదరావు, పాల్గొన్నారు.

గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత

... 5వ పేజీ తరువాయి

పరిష్కరించకపోవడంతో పోర్టు కార్మికులు మరోసారి ఆందోళనకు దిగారు. ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ వచ్చి కార్మిక నాయకులతో చర్చలు జరిపినప్పటికీ కార్మికుల వెనక్కి తగ్గలేదు. కలెక్టర్ సమక్షంలోనే చర్చలు జరగాలని డిమాండ్ చేశారు. కార్మికులు, నిర్వాసితుల ఆందోళనల నేపథ్యంలో పోర్టు ప్రధానగేటు పరిసర ప్రాంతాల్లో స్థానిక పోలీసులతో పాటు సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది భారీగా మోహ రించారు.

కార్మికులు సంయమనం పాటించాలి: కలెక్టర్

మహారాణిపేట: గంగవరం పోర్టు కార్మికుల ఆందోళనపై శనివారం జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున చర్చలు నిర్వహించారు. ఎన్ని కల నియమావళి అమలులో ఉన్నందున, సంయమనం పాటించాలని కార్మిక సంఘాల నాయకులకు సూచించారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లామని, వారు కొంత సమయం కోరా రని కలెక్టర్ వివరించారు. అప్పటివరకూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని కార్మికులకు కోరారు. ఈ సమావేశంలో పోలీసు కమిష నర్ రవిశంకర్ అయ్యన్నార్, గంగవరం పోర్టు సీఈవో అమిత్ మాలిక్, డీసీపీ సత్తిబాబు, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, కార్మిక సంఘాల నాయ కులు పాల్గొన్నారు.

ఓటు నమోదుకు నేడే తుదిగడువు

విశాఖపట్నం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి)

ఓటు నమోదుకు ఆదివారంతో గడువు ముగియనున్నది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు (ఫారం-6)ను సాయంత్రం వరకూ స్వీకరిస్తారు. ఈ ఏడాది జనవరి 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత ఓటు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో అవకాశం కల్పించారు. అయితే రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు ఈనెల 18న నోటిఫికేషన్ విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం వరకూ ఓటు నమోదుకు అవకాశం ఇచ్చారు. తుది జాబితా విడుదలైన తరువాత జిల్లాలో ఇప్పటివరకూ 54 వేల మంది కొత్తగా ఓటర్లుగా చేరారు. దీంతో జిల్లా ఓటర్ల సంఖ్య 19.95 లక్షలకు చేరింది. కాగా ఆదివారం సాయంత్రంలోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉంటే ఓటు హక్కు కల్పించనున్నారు. కొత్తగా పెట్టుకున్న దరఖాస్తుల మేరకు జిల్లాలో ఓటర్ల సంఖ్య ఈనెల 25వ తేదీ తరువాత తెలుస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఆస్తి పన్ను మరో 15% పెంపు

... 5వ పేజీ తరువాయి

కౌన్సిల్‌లో వైసీపీకి మెజారిటీ ఉండడంతో తీర్మానం ఆమోదం పొందింది. దీంతో 2021 రెండో అర్ధ సంవత్సరం నుంచే కొత్త ఆస్తిపన్ను చట్టం అమల్లోకి వచ్చింది. ఈ మేరకు 2021-22 సంవత్సరంలో రూ.450.42 కోట్లు ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా రూ.396.25 కోట్లు వసూలైంది. 2022-23 సంవత్సరంలో రూ.475.51 వసూలు లక్ష్యంగా పెట్టుకుంటే రూ.422.15 కోట్లు వసూలైంది. 2023-24 సంవత్సరంలో రూ.504.65 కోట్లు రాబట్టాలని లక్ష్యంగా పెట్టుకోగా రికార్డు స్థాయిలో రూ.460.12 కోట్లు వసూలైంది. ఇది అంతకుముందు సంవత్సరం వసూలైన ఆస్తి ప న్నుతో పోల్చితే దాదాపు రూ.38 కోట్లు అధికం. అదే 2021-22 ఆర్థిక సంవత్సరంతో మాత్రం రెండేళ్లలో రూ.64 కోట్లు ప్రజలపై అదనపు భారం పడింది. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.535.16 కోట్లు వసూలు చేయాలని జీవీఎంసీ లక్ష్యంగా పె ట్టుకుంది. గత ఏడాది వసూలైన మొత్తంతో పోల్చితే తాజా ఆర్థిక సంవత్సరంలో ప్రజలపై రూ.75 కోట్లు అదనపు భారం మోపడానికి సిద్ధమైంది.

మరో 15 శాతం పెంచుతూ ఆన్‌లైన్‌లో నోటీసులు

2021-22 రెండో అర్ధ సంవత్సరం నుంచి ఆస్తి పన్ను పెంచుతూ వస్తున్న జీవీఎంసీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి మరో 15 శాతం వరకూ పెంచుతూ డిమాండ్ నోటీసులు సిద్ధం చేసింది. కొత్త విధానంలో ఇల్లు ఉన్న ప్రాంతంలో స్థలం ప్రభుత్వ ధరతోపాటు ఆ ఇంటిని నిర్మించడానికి అయ్యే వ్యయాన్ని లెక్కిస్తారు. మొత్తం విలువలో 0.12 శాతాన్ని ఆస్తి పన్నుగా చెల్లించాల్సి ఉంటుంది. ఇలా లెక్కిస్తే ప్రతి అసెస్‌మెంట్‌కు ఆస్తి పన్ను ఒకేసారి రెట్టింపు లేదా అంతకంటే ఎక్కువ కట్టాల్సి వస్తుంది. ఒకేసారి పన్ను రెట్టింపు మొత్తంలో కట్టాలని డిమాండ్ నోటీసు ఇస్తే ప్రజ ల నుంచి వ్యతిరేకత వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించింది. పెరిగిన ఆస్తి ప న్నును ఒకేసారి కాకుండా ఏడాదికి 15 శాతానికి మించకుండా పెంచుకుంటూ వెళ్లాలని (కొత్త విధానంలో చెల్లించాల్సిన ఆస్తి పన్ను మొత్తానికి సమానమయ్యేంత వరకూ) నిర్ణయం తీసుకుంది. ఒకవేళ 2021-22 ఆర్థిక సంవత్సరం నాటికి చెల్లించే పన్నుకు కొత్త విధానంలో పెరిగే పన్నుకు వ్యత్యాసం పెద్దగా లేదనుకుంటే ఏటా ఐదు, పది శాతం చొప్పున మాత్రమే పెంచుతూ అధికారులు డిమాండ్ నోటీసులు సిద్ధం చేస్తున్నారు.

వైసీపీ అభ్యర్థుల్లో గుబులు

ఎన్నికలు ముందు ఆస్తి పన్ను పెంచుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడం తమ విజయావకాశాలను దెబ్బతీస్తుందని వైసీపీ అభ్యర్థులు ఆందోళన చెందుతు న్నారు. ఆస్తి పన్ను గత రెండేళ్ల నుంచి పెంచుతున్నప్పటికీ...ఇప్పుడు, ఎన్నికల సమయంలో మరోసారి ఆస్తిపన్ను పెంచుతూ డిమాండ్ నోటీసులు అందితే ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. నోటీసు లు ప్రత్యక్షంగా జారీచేయడాన్ని అధికారులు తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. తద్వారా పన్ను ఎంత పెంచారనేది తెలుస్తుందని, ఇది కచ్చితంగా వ్యతిరేక అంశమేనని అభ్యర్థులు తమ సన్నిహితుల వద్ద వాపోతున్నారు.

బాబోయ్... సెలవులో వెళ్లిపోవడం ఉత్తమం

... 5వ పేజీ తరువాయి

అనుకూలంగా పనులు చేయించుకుంటున్నారు. వైసీపీ సభలు, సమావేశాలకు మహిళలను తరలించేందుకు జీవీఎంసీ యూసీడీ అధికారులు, సిబ్బంది సేవలను వాడుకుంటున్నారు. అలాగే తాము ఓటర్లకు తాయిలాలు పంపిణీ చేస్తే చూసీచూడ నట్టు వదిలేయాలంటూ పోలీసులు, ఎంసీసీ బృందాల్లో ఉన్న రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. వైసీపీ నేతలు చెప్పినట్టు వింటే ప్రతిపక్షాలు ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాయి. ఆధారాలను పత్రికలకు కూడా అందజే స్తుండడంతో కథనాలు ప్రచురితమైపోతున్నాయి. వీటి ఆధారంగా ఆయా అభి యోగాలు, ఆరోపణలపై ఎన్నికల సంఘం విచారణకు ఆదేశిస్తోంది.

తాజాగా జీవీఎంసీలోని ఆర్పీలంతా తమ పరిధిలోని మహిళా సంఘాలకు సంబంధించిన వివరాలు, సభ్యుల కుటుంబ సభ్యుల వివరాలను అందజేయా లంటూ యూసీడీ విభాగంలోని కొంతమంది సీఓలు వాట్సాప్‌లో మెసేజ్‌తోపాటు ఎలా తిరిగి తమకు పంపించాలనేది తెలుపుతూ ఒక ఫార్మెట్‌ను పంపించారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితం కావడంతో ఎన్నికల సంఘం సూచన మేరకు జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా వ్యవహరించిన జీవీఎంసీ అదనపు కమిషనర్ విశ్వనాథన్ అభియోగాలు వాస్తవమే నని నిర్ధారిస్తూ నివేదిక అందజేయడంతో బాధ్యులుగా గుర్తించిన 17,18,19 వార్డుల సీఓలు తిరుమలరావు, నరసింహులు, ఎస్.వి.రమణలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ శనివారం ఆదేశాలు జారీచేశారు. వీరితోపాటు జోన్-3 ఏపీడీ దుర్గాప్రసాద్‌కు షోకాజ్ నోటీసు జారీచేస్తూ, ఎన్నికలకు సంబంధించిన విధుల నుంచి తొలగించారు. కొంతమంది ఆర్పీలను కూడా ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ వ్యవహారం ప్రభు త్వ అధికారులను కలవరపాటుకు గురిచేసింది. తమ ఇబ్బందుల గురించి వైసీపీ నే తలకు చెబితే 'ఏం పర్వాలేదు. మళ్లీ మనమే అధికారంలోకి వస్తాం. అన్నీ పరిష్కరిం చేసుకోవచ్చు. ఎన్నికల్లో మాకు సహకరించాల్సిందే తప్పదు' అంటూ బలవంతం చేస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఇటువంటి తరుణంలో ఏదోవిధంగా కొన్నాళ్ల పాటు సెలవుపెట్టి వెళ్లిపోవడమే మంచిదని పలువురు ఉద్యోగులు భావిస్తున్నారు. ఇదే విషయాన్ని తమకు సన్నిహితులైన వారి వద్ద ప్రస్తావిస్తున్నారు.

హైస్కూళ్ల ప్లస్ అట్టర్‌ఫ్లాప్

... 5వ పేజీ తరువాయి

పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ)గా డిప్యూటేషన్‌పై నియమించింది. ప్రతి టీచరుకు బేసిక్ ఆధారంగా వచ్చే ఒక ఇంక్రిమెంటు ప్రతి నెలా ఇవ్వాలని విద్యా శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలో 71 మంది సీనియర్లు పీజీటీలుగా ఆరు హైస్కూలు ప్లస్‌లలో నియమితులయ్యారు. అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పనిచేసిన పలువురు టీచర్లు నగరంలో పనిచేయవచ్చునని హైస్కూలు ప్లస్‌లలో చేరిపోయారు తప్ప అంత సీరియస్‌గా తరగతుల బోధనలో మమేకం కాలేదన్న ఆరోపణలున్నాయి.

అన్ని అడ్డంకులే..

ఉన్నత పాఠశాలల్లో నాలుగు గదులు హైస్కూలు ప్లస్‌కు కేటాయించారు. పూర్తిగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి అజమాయిషీలో పీజీటీలు పనిచేయాలి. అయితే హెచ్ఎం, పీజీటీల మధ్య ఆధిపత్య పోరు సాగింది. దీనిపై విద్యాశాఖ దృష్టిసారించలేదు. హైస్కూలు ప్లస్‌లో ఇంటర్ తరగతులు ప్రవేశపెట్టినా అక్కడ పీజీటీలు మొత్తం పాఠశాల విద్యా శాఖ అజమాయిషీలో పనిచేస్తున్నారు. పాఠశాలలు కూడా పాఠశాల విద్య మునిసిపల్ పరిపాలన శాఖకు చెందినవి. అయితే ఇంటర్ తరగతులకు సంబంధించి సిలబస్, పరీక్షలు మాత్రం ఇంటర్ బోర్డు, ఇంటర్ విద్యాశాఖ నిర్వహిస్తోంది. మొత్తం ఇంటర్ బోర్డు, పాఠశాల విద్యాశాఖ మధ్య సమన్వయం లేకపోవడం బోధనపై తీవ్ర ప్రభావం చూపింది. ఇంకా ఆరు హైస్కూలు ప్లస్‌లలో ఎంపీసీ, బైపీసీ విద్యార్థినులకు ఇంటర్ స్థాయిలో ప్రయోగశాలలు లేవు. సీనియర్ ఇంటర్ చదివే బాలికలు సమీపంలోని జూనియర్ కళాశాలలకు వెళ్లి అక్కడ లెక్చరర్లకు నామమాత్రం రుసుం చెల్లించి లేబొరేటరీల్లో ప్రయోగాలు చేశారు. కాగా పీజీటీలుగా 2023 జూన్‌లో చేరిన 71 మందికి ఇంటర్ విద్యా బోధనను అనుగుణంగా పునశ్చరణ తరగతులు నిర్వహించలేదు. ఈ విషయంలో ఇంటర్ విద్యా శాఖ చొరవ తీసుకోలేదు. ఇదిలావుండగా గత ఏడాది జూన్‌లో చేరిన పీజీటీలకు ఇప్పటివరకూ అదనపు ఇంక్రిమెంట్లు అందలేదు. ప్రతినెలా సగటున ఒక పీజీటీకి జీతానికి అదనంగా రూ.3 వేలు అందాలి. కానీ పరీక్ష ఫలితాలు వచ్చినా పీజీటీలకు ఇంక్రిమెంట్లు అందలేదు. శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో పరీక్ష తప్పిన బాలికలు మళ్లీ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయడానికి స్పెషల్ తరగతులు నిర్వహించాలని విద్యా శాఖ తాజాగా ఆదేశించింది.

వచ్చే విద్యా సంవత్సరంలో మూడుచోట్ల హైస్కూలు ప్లస్

ఈ ఏడాది జూన్ నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరంలో జిల్లాలో కొత్తగా మరో మూడు ఉన్నత పాఠశాలల్లో హైస్కూలు ప్లస్‌లు ప్రారంభించనున్నారు. పద్మనాభం మండలం రెడ్డిపల్లి అగ్రహారం, గోపాలపట్నం మండలం హెచ్‌సీ వెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలు, నగరంలోని కురుపాం మార్కెట్ సమీపాన గల ఎంపీడీఎం ఉన్నత పాఠశాలలో బాలికల కోసం ఇంటర్ ప్రథమ ఏడాది తరగతులు ప్రారంభిస్తారు. ఈ మూడు ఉన్నత పాఠశాలల్లో చదువుకునే బాలికలకు అక్కడే ఇంటర్‌లో ప్రవేశాలు కల్పించేలా తల్లిదండ్రులను నచ్చజెప్పాలని హెచ్ఎంలకు విద్యా శాఖ ఆదేశించింది.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

అగనంపూడి, ఏప్రిల్ 13: దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఇన్ఫర్మేషన్ షేరింగ్ ఎనాలిసిస్ సెంటర్ (ఐఎస్ఏసీ) ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అంశంపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంనాకి ముఖ్యఅతిథిగా హాజరైన సంస్థ ప్రతినిధి ఆనంద్ నాయుడు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలు అధికమయ్యాయన్నారు. సాఫ్ట్‌వేర్ కంప్యూటర్ వినియోగం పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాలు నానాటికీ పెరిగిపోతున్నాయని, అందువల్ల అపరిచిత వ్యక్తుల మెసేజ్‌లు, ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం ఆనంద్‌నాయుడును కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల రెక్టార్ వి.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ జె.సుధాకర్, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** గోకుల్, శ్రీకన్య, మౌర్య (గోపాలపట్నం) హెవెన్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), దుర్గ (మధురవాడ)
- **లవ్ గురు :** శారద, సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక),
- **శ్రీరంగనీతులు :** కిన్నెర, శ్రీ నరసింహ (గోపాలపట్నం),
- **ది ఫ్యామిలీ స్టార్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), శ్రీకన్య-1, హెవెన్, సీతారామయ్య (పరవాడ), సప్తగిరి (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి),
- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి,
- **భరతనాట్యం :** రమాదేవి, లక్ష్మీకాంత్ (గాజువాక), తాతా (తగరపువలస), సుకన్య (గోపాలపట్నం)
- **ప్రేమలు :** వెంకటేశ్వర, లీలామహల్

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 18, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 26, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 30, బీరకాయలు 36, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 26, క్యాబేజీ 26, క్యారెట్ 30, దొండకాయలు 20, బంగాళదుంపలు 27, అరటికాయ (పెద్దది) 7, అల్లం (పాతది) 155, మునక్కాడలు (కిలో) 30, బరబాటి 26, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 28, దోసకాయలు 14, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 50, ఆగాకర 110, పొటల్స్ 68, కీరదోస 20, క్యాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 30, చిలగడదుంపలు 30, కంద 60, దేముడుచిక్కుడు 62, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 45, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్		
రైతు ధర	--	115
ఫారం ధర	--	135
విత్ స్కిన్	--	240
స్కిన్‌లెస్	--	250

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..



గాజువాకలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

కూటమి విజయం చారిత్రక అవసరం

టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

గాజువాక, ఏప్రిల్ 13: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే కూటమి విజయం చారిత్రక అవసరమని టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో నాశనమైన రాష్ట్రానికి మంచిరోజులు రావాలంటే కూటమి విజయం సాధించాలన్నారు. వైసీపీ అధికారంలో వచ్చాక ఏ ఒక్క పరిశ్రమ రాలేదని, ఉన్న పరిశ్రమలు వెనక్కి తరలిపోవడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని అవినీతి మన రాష్ట్రంలో వైసీపీ హయంలో జరిగిందన్నారు. గంగవరం పోర్టు కార్మికుల ఉద్యమానికి కూటమి మద్దతుగా నిలుస్తుందన్నారు. జనసేన గాజువాక ఇన్‌చార్జి కోన తాతారావు మాట్లాడుతూ కూటమి విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్రం బాగు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు బొండా జగన్, పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, దల్లి గోవిందరెడ్డి, నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, గంధం వెంకటరావు, నల్లూరు సూర్యనారాయణ, గోమాడ వాసు, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణే ధ్యేయం: 'పల్లా'

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, నిర్వాసితులకు న్యాయం చేయడమే తన ధ్యేయమని టీడీపీ 'గాజువాక' అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. 87వ వార్డులో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కూటమి ధ్యేయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్, జనసేన పీఏసీ సభ్యుడు కోన తాతారావు, నాయకులు ఎస్.కనకరాజు, ఎస్ఎస్ విజయరామరాజు, రాజన్‌రాజు, డీవీ అప్పారావు, సత్తిబాబు, పెంటారావు, తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న పాల్తేటి పెంటారావు

ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని నిలిపివేయాలి: దళిత నేత పెంటారావు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 13: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ తక్షణమే నిలుపుదల చేయాలని దళిత నేత పాల్తేటి పెంటారావు కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 1,157వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరానికి హాజరై కార్మికులకు సంఘీభావం తెలిపిన అనంతరం పెంటారావు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల మోదీ పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పెదగంట్యాడ, ఏప్రిల్ 13: జీవీఎంసీ 65వ వార్డు పరిధి వెంకటాద్రి కొండపై ఉన్న వేంకటేశ్వరాలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం జరిగిన పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్న సమారాధన చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల, కమిటీ సభ్యులు డి రామకృష్ణ, పి.రామారావు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



ఆటోనగర్ డీ-బ్లాక్‌లో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ఆటోనగర్ డీ-బ్లాక్‌లో అగ్ని ప్రమాదం

వ్యర్థ పదార్థాలకు నిప్పు పెట్టిన ఆకతాయిలు

భరించరాని దుర్వాసనతో ఇబ్బందులు పడిన స్థానికులు

ఆటోనగర్, ఏప్రిల్ 13: జీవీఎంసీ 71 వార్డు పరిధిలోని ఆటోనగర్ డీ-బ్లాక్ వద్ద శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కొంతమంది ఆకతాయిలు సమీపంలోని వ్యర్థాలకు నిప్పు పెట్టారు. చిన్నగా మొదలైన మంటలు కాస్త తీవ్ర రూపం దాల్చి చుట్టపక్కలకు వ్యాపించడంతో దట్టమైన పొగ అలుముకుంది. వ్యర్థ పదార్థాలతో పాటు ప్లాస్టిక్ సామగ్రి దగ్ధమవ్వడంతో భరించలేని దుర్వాసనతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎప్పటికప్పుడు ఇక్కడి వ్యర్థాలను ఆకతాయిలు తగులబెడుతుండడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాలతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఏపీఐఐసీ, ఐలా అధికారులు నాటిన మొక్కలు కూడా కాలిపోతున్నాయని వాపోతున్నారు. కాగా అగ్ని ప్రమాదం జరిగినట్టు తెలుసుకున్న వెంటనే ఏపీఐఐసీ ఐలా కమిషనర్ కె.జయచంద్ర ఆటోనగర్‌లోని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఆటోనగర్ ప్రాంతంలో పలు పరిశ్రమలకు సంబంధించిన వ్యర్థాలు పేరుకుపోతున్నా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఐలా పాలక మండలి సభ్యులు స్పందించి పర్యావరణానికి హాని కలిగిస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరిన డ్రైనేజీ

పెదగంట్యాడ, ఏప్రిల్ 13: బాలచెరువు రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. బీసీ రోడ్డులోని దయాళ్‌నగర్ నుంచి పెదగంట్యాడ వరకు ఉన్న మురుగు కాలువ గట్లు పూర్తిగా విరిగిపోయాయి. ఇటీవల ఇక్కడి రోడ్డును ఆధునీకరించిన జీవీఎంసీ అధికారులు ఈ డ్రైనేజీ గురించి పట్టించుకోలేదు. గాజువాక మునిసిపాలిగా ఉన్న సమయంలో రోడ్డు పక్కన తాత్కాలిక డ్రైనేజీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత గాజువాక మునిసిపాలిటీ జీవీఎంసీలో విలీనమయ్యాక ఈ డ్రైనేజీ బాగోగుల గురించి పట్టించుకునే నాథులే కరువయ్యారు. దీంతో డ్రైనేజీకి ఇరుపక్కలా ఉన్న గట్లు విరిగిపోయి కాలువలోనే పడిపోయాయి. దీంతో మురుగు నీరు ఈ కాలువ నుంచి సజావుగా దిగువ ప్రాంతానికి వెళ్లడం లేదు. దయాళ్‌నగర్ కాలనీకి చెందిన వాడుక నీరంతా ఈ డ్రైనేజీ నుంచే దిగువ ప్రాంతానికి ప్రవహించాల్సి ఉంటుంది. రోజుల తరబడి మురుగు తిష్ట వేయడంతో తీవ్ర దుర్వాసనతో సతమతం అవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు దోమలు విజృంభిస్తున్నాయని, దీనివల్ల ఎక్కడ జ్వరాలు ప్రబలుతాయోనని భయందోళన చెందుతున్నామని వాపోతున్నారు. అందువల్ల జీవీఎంసీ అధికారులు, పాలకులు స్పందించి డ్రైనేజీని ఆధునీకరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



కాలువ గట్లు విరిగిపోయిన దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాజశేఖర్

కార్మికులకు అండగా ఇంటక్

యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 13: సంస్థ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమానికి ఉక్కు కర్మాగార యాజమాన్యం మరింత కృషి చేయలాని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ కోరారు. ప్లాంట్‌లో శనివారం జరిగిన ముఖ్య కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోయినప్పటికీ ఇప్పటివరకు ప్రగతిపథంలో నాణ్యమైన ఉత్పత్తులతో ముందుకు సాగుతుందన్నారు. సొంత గనులు కేటాయించి స్టీల్‌ప్లాంట్‌కు సహకారాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో ఇంటక్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్లాంట్‌ను రక్షించుకునేందుకు ఎలాంటి పోరాటాలకైనా తాము సిద్ధమన్నారు. ప్లాంట్ కోసం త్యాగం చేసిన ఉక్కు నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయపరంగా రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలన్నారు. వేతన సవరణ చేపట్టాలని, ప్రతినెలా సకాలంలో జీతాలు ఇవ్వాలన్నారు. ఈ నెల 16న ఈడీ (వర్క్స్) కార్యాలయం వద్ద చేపట్టనున్న ధర్నాలో భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొనవలసిందిగా రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఇంటక్ ప ప్లాంట్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, బి.గోపాలరాజు, జి.ప్రభాకర్‌రెడ్డి, కొమ్ము ప్రసాద్, ఎస్‌పి.నాయుడు, డి.మోహన్, మంత్రి గోపినారాయణ, పీవీ.నగేష్, గంగవరం గోపి, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరు

హెచ్‌ఎంఎస్ స్టీల్‌ప్లాంట్ ప్రధాన కార్యదర్శి జి.గణపతిరెడ్డి

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 13: కార్మిక సమస్యలు పరిష్కారానికి యూనియన్ తరపున రాజీ లేని పోరాటాలు చేస్తున్నామని హెచ్‌ఎంఎస్ స్టీల్‌ప్లాంట్ ప్రధాన కార్యదర్శి జి.గణపతిరెడ్డి అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం మరిన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా కార్మిక సమస్యల పరిష్కారానికి తాము తొలి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. యూనియన్ నాయకులు దొమ్మేటి అప్పారావు, అమ్మోరు, రమణ, సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కు యాజమాన్యం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి'

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 13: ఉక్కు కాంట్రాక్టు కార్మికులకు యాజమాన్యం గతంలో ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేర్చాలని అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్లాంట్‌లో శనివారం జరిగిన అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గతంలో చేసిన నిరవధిక సమ్మె సమయంలో యాజమాన్యం సమస్యలు పరిష్కరించేందుకు హామీ ఇచ్చినా కార్యరూపం దాల్చలేదన్నారు. అందువల్ల తక్షణమే యాజమాన్యం స్పందించాలని, లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మంత్రి రవి, బొడ్డ గోవింద్, పిట్టా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం సాయంత్రం గాజువాకలో జరగనున్న చంద్రబాబునాయుడు ప్రజాగళం సభా స్థలిని పరిశీలిస్తున్న టీడీపీ నేతలు పల్లా శ్రీనివాసరావు, గండి బాబ్జీ, తదితరులు

తారెత్తిస్తున్న ఎండలు.. తడారిపోతున్న గొంతులు

- చలివేంద్రాల ఏర్పాటులో జీవీఎంసీ తాత్సారం
- తాగునీరు అందక అగచాట్లు
- నగరవాసులతోపాటు ఇతర ప్రాంతాల వారికీ అవస్థలు

మాధవధార, ఏప్రిల్ 13; ఈ ఏడాది గతంలో ఎన్నడూలేనంతగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు. ఈస్థితిలో ఇళ్లనుంచి బయటకు వస్తే నగరంలో గొంతు తడుపుకునేందుకు కానరాని దుస్థితి నెల కొంది. ఇంతగా ఎండలు విజృంభిస్తున్నా, జీవీఎంసీ నగరంలో చలి వేంద్రాల ఏర్పా టులో జాప్యం వహించడం విశేషం. దీంతో రోజూ నగరానికి వివిధ ప నులపై వేలాదిమంది వస్తున్నవారు, ప్రయాణికులు చుక్కతాగునీటికి అగచాట్లు పడాల్సివస్తోంది. వేసవిప్రారంభమై ఇన్నిరోజులవుతున్నా, ప్రధాన కూడళ్లలో జీవీఎంసీ చలివేంద్రాల ఏర్పాటులో తాత్సారం వహిస్తుండంపై విమర్శలు తలెత్తుతున్నాయి. ఎండలు దంచేస్తున్నా, కొన్నిచోట్ల మాత్రమే చలివేంద్రాలను ప్రారంభిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. నగరంలో పెరిగిన జనాభాకు తగ్గట్టుగా జీవీఎంసీ ఎక్కడా స్వచ్ఛమైన నీరందించే ఏర్పాట్లు కానరావడంలేదు. కనీసం ఈ వేసవిలోనైనా చలివేంద్రా ల ద్వారా దాహార్తిని తీర్చుతారంటే ఆ ప్రయత్నాలు తూతూ మంత్రంగా సాగుతున్నాయి. దీంతో జనాలు దాహార్తితో విలవిల్లాడుతున్నారు.



ఆర్అండ్‌బీ బస్టాప్ పక్కన పందిరి వేసి వదిలేసిన జీవీఎంసీ

స్వచ్ఛంద సంస్థలు, కాలనీ సంఘాల చొరవ

జీవీఎంసీ ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఎక్కడా చలివేం ద్రాలు ఆరంభం కాలేదు. స్వచ్ఛంద సంస్థలు, కాలనీ సంఘాలు ముందుకు వచ్చి రోడ్లపై రాకపోకలు సాగించే వారికి దాహార్తి తీరుస్తున్నాయి. ఏప్రిల్ రెండవ వారం ముగుస్తున్నా, ఇంకా జీవీఎంసీ 49వవార్డు బర్మా క్యాంపు పరి సరాలు, 50వవార్డు బిర్లా జంక్షన్, 51వవార్డు ఆర్ అండ్‌బీ బస్టాపు ప్రాంతా ల్లో తాటాకు పందిళ్లు మాత్రమే దర్శనం ఇస్తున్నాయి. జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధ్వర్యంలో ఏర్పాటు చేసే చలివేంద్రాలపై ఏటా సీఎం జగన్ ఫొటోతో పందిర్లు కనబడేవి. ఇపుడు మరి ఆ అవకాశం లేనందునేమో, ప్రజాప్రతినిధులు, జీవీఎంసీ అధికారులు చలివేంద్రాల ఏర్పాటుపై శ్రద్ధవహిం చడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చలివేంద్రాలతో పాటు హరిత షెల్ట ర్ల పేరిట గ్రీన్ మ్యాట్‌లు కట్టి బస్టాపుల వద్ద ఎండల్లో వేచి ఉండే వారికి కా స్త ఊరటగా గత ఏడాది వరకు టెంట్లు కల్పించారు. ఈ ఏడాది ఎన్నికల విధులు, నిధుల కొరతో, కాంట్రాక్టు ప్రాతిపదికన ఏర్పాటు చేసే చలివేంద్రా లు ఇంకా ప్రారంభంకావడంలేదని తెలుస్తోంది. 50వవార్డు హైవే సర్వీసు రోడ్డులో సమీప వంశీనగర్ కాలనీ వాసులు భారీ మజ్జిగ చలివేంద్రం ఏర్పా టు చేశారు. డాక్ యార్డు ఎంప్లాయీస్ బృందంగా ఏర్పడి నగర వాసుల దా హార్తి తీర్చారు.



మాధవధార వంశీనగర్‌లో స్థానికులు ఏర్పాటుచేసిన చలివేంద్రం

ఓటు నమోదుకు నేడే తుదిగడువు

విశాఖపట్నం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి)

ఓటు నమోదుకు ఆదివారంతో గడువు ముగియనున్నది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు (ఫారం-6)ను సాయంత్రం వరకూ స్వీకరిస్తారు. ఈ ఏడాది జనవరి 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత ఓటు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో అవకాశం కల్పించారు. అయితే రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు ఈనెల 18న నోటిఫికేషన్ విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం వరకూ ఓటు నమోదుకు అవకాశం ఇచ్చారు. తుది జాబితా విడుదలైన తరువాత జిల్లాలో ఇప్పటివరకూ 54 వేల మంది కొత్తగా ఓటర్లుగా చేరారు. దీంతో జిల్లా ఓటర్ల సంఖ్య 19.95 లక్షలకు చేరింది. కాగా ఆదివారం సాయంత్రంలోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉంటే ఓటు హక్కు కల్పించనున్నారు. కొత్తగా పెట్టుకున్న దరఖాస్తుల మేరకు జిల్లాలో ఓటర్ల సంఖ్య ఈనెల 25వ తేదీ తరువాత తెలుస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఆస్తి పన్ను మరో 15% పెంపు

... 5వ పేజీ తరువాయి

కౌన్సిల్‌లో వైసీపీకి మెజారిటీ ఉండడంతో తీర్మానం ఆమోదం పొందింది. దీంతో 2021 రెండో అర్ధ సంవత్సరం నుంచే కొత్త ఆస్తిపన్ను చట్టం అమల్లోకి వచ్చింది. ఈ మేరకు 2021-22 సంవత్సరంలో రూ.450.42 కోట్లు ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా రూ.396.25 కోట్లు వసూలైంది. 2022-23 సంవత్సరంలో రూ.475.51 వసూలు లక్ష్యంగా పెట్టుకుంటే రూ.422.15 కోట్లు వసూలైంది. 2023-24 సంవత్సరంలో రూ.504.65 కోట్లు రాబట్టాలని లక్ష్యంగా పెట్టుకోగా రికార్డు స్థాయిలో రూ.460.12 కోట్లు వసూలైంది. ఇది అంతకుముందు సంవత్సరం వసూలైన ఆస్తి ప న్నుతో పోల్చితే దాదాపు రూ.38 కోట్లు అధికం. అదే 2021-22 ఆర్థిక సంవత్సరంతో మాత్రం రెండేళ్లలో రూ.64 కోట్లు ప్రజలపై అదనపు భారం పడింది. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.535.16 కోట్లు వసూలు చేయాలని జీవీఎంసీ లక్ష్యంగా పె ట్టుకుంది. గత ఏడాది వసూలైన మొత్తంతో పోల్చితే తాజా ఆర్థిక సంవత్సరంలో ప్రజలపై రూ.75 కోట్లు అదనపు భారం మోపడానికి సిద్ధమైంది.

మరో 15 శాతం పెంచుతూ ఆన్‌లైన్‌లో నోటీసులు

2021-22 రెండో అర్ధ సంవత్సరం నుంచి ఆస్తి పన్ను పెంచుతూ వస్తున్న జీవీఎంసీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి మరో 15 శాతం వరకూ పెంచుతూ డిమాండ్ నోటీసులు సిద్ధం చేసింది. కొత్త విధానంలో ఇల్లు ఉన్న ప్రాంతంలో స్థలం ప్రభుత్వ ధరతోపాటు ఆ ఇంటిని నిర్మించడానికి అయ్యే వ్యయాన్ని లెక్కిస్తారు. మొత్తం విలువలో 0.12 శాతాన్ని ఆస్తి పన్నుగా చెల్లించాల్సి ఉంటుంది. ఇలా లెక్కిస్తే ప్రతి అసెస్‌మెంట్‌కు ఆస్తి పన్ను ఒకేసారి రెట్టింపు లేదా అంతకంటే ఎక్కువ కట్టాల్సి వస్తుంది. ఒకేసారి పన్ను రెట్టింపు మొత్తంలో కట్టాలని డిమాండ్ నోటీసు ఇస్తే ప్రజ ల నుంచి వ్యతిరేకత వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించింది. పెరిగిన ఆస్తి ప న్నును ఒకేసారి కాకుండా ఏడాదికి 15 శాతానికి మించకుండా పెంచుకుంటూ వెళ్లాలని (కొత్త విధానంలో చెల్లించాల్సిన ఆస్తి పన్ను మొత్తానికి సమానమయ్యేంత వరకూ) నిర్ణయం తీసుకుంది. ఒకవేళ 2021-22 ఆర్థిక సంవత్సరం నాటికి చెల్లించే పన్నుకు కొత్త విధానంలో పెరిగే పన్నుకు వ్యత్యాసం పెద్దగా లేదనుకుంటే ఏటా ఐదు, పది శాతం చొప్పున మాత్రమే పెంచుతూ అధికారులు డిమాండ్ నోటీసులు సిద్ధం చేస్తున్నారు.

వైసీపీ అభ్యర్థుల్లో గుబులు

ఎన్నికలు ముందు ఆస్తి పన్ను పెంచుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడం తమ విజయావకాశాలను దెబ్బతీస్తుందని వైసీపీ అభ్యర్థులు ఆందోళన చెందుతు న్నారు. ఆస్తి పన్ను గత రెండేళ్ల నుంచి పెంచుతున్నప్పటికీ...ఇప్పుడు, ఎన్నికల సమయంలో మరోసారి ఆస్తిపన్ను పెంచుతూ డిమాండ్ నోటీసులు అందితే ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. నోటీసు లు ప్రత్యక్షంగా జారీచేయడాన్ని అధికారులు తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. తద్వారా పన్ను ఎంత పెంచారనేది తెలుస్తుందని, ఇది కచ్చితంగా వ్యతిరేక అంశమేనని అభ్యర్థులు తమ సన్నిహితుల వద్ద వాపోతున్నారు.

కనకమహాలక్ష్మికి తులసీదళార్చన

పూర్ణామార్కెట్, ఏప్రిల్ 13: వన్‌టౌన్ బురుజుపేట కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం లో శనివారం తులసిదళార్చన ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఉభ య దాతల చేత అర్చకు లు సాం ప్రదా య బద్ధంగా పూజ లు జరిపించారు. అమ్మవా రిని తులసీదళాలతో అలంకరించారు. ప్రతీ శనివారం ఆల యంలో నిర్వహించే తులసిద ళార్చన సేవల్లో పా ల్గొన దలచిన భక్తులు రూ. 1500 రుసుం చెల్లించాల్సించాల్సి ఉంటుందని ఆలయ అధికారులు వెల్లడించారు. అధిక సంఖ్య లో భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సహాయ కార్యని ర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



తులసీ దళార్చనలో అమ్మవారు

43వ వార్డులో విష్ణుకుమార్‌రాజు ప్రచారం

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 13: గ్రేటర్ 43వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణు కుమార్‌రాజు ఎన్నికల ప్రచారాన్ని శనివారం ఎనభై అడుగుల రోడ్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు, కార్యకర్తలు యాపిల్ పండ్లతో తయారుచేసిన గజమాలను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి అభ్యర్థులు గెలిపిస్తే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలుచేసే అవకాశం ఉంటుందన్నారు. వైసీపీ పాలనంతా అవినీతి, అక్రమాలతోనే కొనసాగుతోందన్నారు. ఇలాంటి ప్రభుత్వా నికి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అక్కయ్య పాలెం మండల బీజేపీ అధ్యక్షురాలు మళ్ల లక్ష్మి, సీనియర్ నాయకులు రఘునాథ్, కొయిలాడ వెంకటేశ్, ఆవాల నా రాయణస్వామి, రఘునాథ్, యాగాటి ఆదిలక్ష్మి, ఈతలపాక సుజాత, గొలగాని సౌజన్య, అమ్మాజి, హర్షవల్లి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి 31వ వార్డు వైసీపీ నాయకులు

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 13: జీవీఎంసీ పరిధి 31వ వార్డు వైసీపీ నాయకులు ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసిన సంగతి విదితమే. వార్డు కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన బత్తిన నవీన్‌కుమార్, వార్డు అధ్యక్షుడు బత్తిన నాగరాజు సమక్షంలో వార్డుకు చెందిన వైసీపీ నాయ కులు శనివారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షు డు గండిబాబ్జీ, దక్షిణ నియోజకవర్గ నాయకులు సీతంరాజు సుధాకర్ వీరికి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనేరాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. దక్షిణ నియోజకవర్గంలో టీడీపీ పూర్వవైభవానికి కృషి చేస్తామన్నారు.కార్యక్ర మంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీకి పుష్పగుచ్ఛమిస్తున్న పార్టీలో చేరిన నాయకులు

బాబ్జీని కలిసిన గాజువాక నాయకులు

విశాఖపట్నం: గాజువాక నియోజకవర్గ పరిధిలో పలువురు నా యకులపై ఉన్న సస్పెన్షన్‌ను టీడీపీ తొలగించింది. ఈ నేపథ్యంలో తిరిగి పార్టీలోనికి వచ్చిన నాయకులు లేళ్ల కోటేశ్వరరావు, కాకి గోవిం దరెడ్డి, బొడ్డు పైడిరాజు తదితరులు శనివారం నగరంలో పార్టీ కార్యాల యానికి వచ్చి విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు గండిబాబ్జీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారంతా బాబ్జీని సత్క రించారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని వారందరికి బా బ్జీ సూచించారు.ఈకార్యక్రమంలోపార్టీ సీనియర్ నేత తొట్టెంపూడి హర్ష వర్ధన ప్రసాద్, కర్రి ఈశ్వరరావు, బొడ్డు శివ, రమణ తదిత రులున్నారు.

కళారంగానికి ప్రాచుర్యం కల్పించాలి



నాటక కళాకారుడు డేవిడ్‌రాజుని సత్కరిస్తున్న సభ్యులు

మాధవధార, ఏప్రిల్ 13 ; మాదవధారలో శ్రీ సాయి కళా నికేతన్ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో శనివారం కళాకారు లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు చౌదరి అప్పారావు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రా ష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక నంది నాటక అవార్డు గ్రహీత డేవి డ్ రాజును ఘనంగా సత్కరించారు. పౌరాణిక కళాకారులు దాలినాయుడుని సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ తు లాభారం పద్యనాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో స్థాని కులు, కళా రంగ అభిమానులు హాజరయ్యారు. వేడుకలో ప్రముఖ న్యాయవాది వెంకటరమణ, జీవీఎంసీ అడిషనల్ క మిషనరు పి.నల్లనయ్య, కార్పొరేటర్ వి.ప్రసాద్ ఉన్నారు.

ఆదర్శనీయులు అంబేడ్కర్



విజేతలకు బహుమతులందజేస్తున్న ప్రొఫెసర్ అర్జున్

మర్రిపాలెం/ మురళీనగర్, ఏప్రిల్ 13: రాజ్యాంగ ని ర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రతిఒక్కరికీ ఆదర్శనీయులని ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ అసోసి యేషన్ అధ్యక్షులు పీతల అర్జున్ అన్నారు. అంబేడ్కర్ జయం తి సందర్భంగా మాధవధారలో సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య వ్యవస్థాపకులు సనపల నారాయణస్వామి ఆధ్వర్యం లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మా ట్లాడారు. అంబేడ్కర్ దళితులు, అట్టడుగువర్గాల అభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిద న్నారు. విద్యార్థులు ఆయ ను స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని కోరారు. ఈకార్యక్ర మం లో 50,51 వార్డుల కార్పొరేటర్లు రొయ్యి వెంకటరమణ, వావిల పల్లి ప్రసాద్, అప్పన్న ప్రచార కమిటీ సభ్యులు సనపల ధనంజ యస్వామి, ఎస్.రవికుమార్, పాతపట్నం రామ్మోహన్, కరిమిరెడ్డి శ్యామ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా రైల్వే అంతర్ శాఖల క్రీడలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 13: వాల్తేరు రైల్వే స్పోర్ట్సు మేళాలో భాగంగా డివిజనల్ అంతర్ శాఖ క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శనివారం జరిగిన మహిళల వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో కమర్షి యల్, పర్సనల్, డీఎల్‌ఎస్, ఇంజనీరింగ్, సీ అండ్‌డబ్ల్యూ ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో ఎస్.లక్ష్మి, పి.నాగ మణి, ఎ.పుణ్యవతి, కె.నీలవేణి, కె.శారద వివిధ కేటగిరిలలో స్వర్ణ పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ పోటీలకు వాల్తేరు డివిజన్ సీనియర్ డీపీవో రంజన్ మహంతి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పతకాలు అందజేసి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్పోర్ట్సు ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, వెయిట్ లిఫ్టింగ్ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ 'కాండ్రేగుల'కు అదనపు బాధ్యతలు

విశాఖపట్నం, ఏప్రిల్ 13: జిల్లాప్రధాన సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాండ్రేగుల జగదీశ్వరరావు విశాఖ రెండవ అదనపు జిల్లా కోర్టు పీపీగా అద నపు బాధ్యతలు చేపట్టారు. ఈయన 2023 వరకు ఒకటవ అదనపు జిల్లా కో ర్టు, మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం, ఎన్‌డీపీఎస్ ప్రత్యేక కోర్టుల ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. జగదీశ్వరరావు గత 26 ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. విశాఖ బార్ అసోసి యేషన్ కోశాధికారిగా, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై స్ఫూర్తిదాయకమైన సేవ లందించారు. అదనపు పీపీగా బాధ్యతలు చేపట్టడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

అథ్లెటిక్స్‌లో శ్యామ్‌సుందర్‌కు పతకాలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఏప్రిల్ 13: అంత ర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ మీట్‌లో న గరానికి చెందిన బి.శ్యామ్ సుందర్ యాదవ్ రెండు స్వర్ణ, రజత పతకం సొం తం చేసుకున్నారు. నేపా ల్‌లో జరిగిన ఈ మీట్ లో పురుషుల 72 ప్లస్ ఏళ్ల వి భాగంలో శ్యామ్ ...100మీ., 200మీ. పరుగులో పసిడి పతకా లు కైవసం చేసుకోగా, షార్ట్‌పుట్‌లో రజత పత కం సాధించారు. ఇప్పటివరకు అనేక అంతర్జాతీయ, జాతీయ అథ్లెటిక్స్ మీట్‌లో పతకాల పంట పండిస్తున్న శ్యామ్‌సుందర్... వర్ధమాన, ఔత్సాహిక అథ్లెట్లకు స్ఫూర్తిగా నిలవడం విశేషం.



స్వర్ణపతకం అందుకుంటున్న శ్యామ్

27 నుంచి మ్యూజికల్ క్లబ్ సాంస్కృతిక పోటీలు

సీతమ్మధార, ఏప్రిల్ 13 : మిరాకిల్ మ్యూజికల్ క్లబ్ సారధ్యంలో ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా ఈనెల 27, 28 తేదీల్లో వివిధ అంశాలపై సాంస్కృతిక పోటీలు నిర్వహి ంచనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు మహ్మద్ షకీల్ తెలిపారు. ఈ మేరకు శనివారం పోస్టర్లు ఆవి ష్కరించారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 25వ తేదీలోగా 99664 85335 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్ పాల్గొన్నారు.

బాబోయ్... సెలవులో వెళ్లిపోవడం ఉత్తమం

... 5వ పేజీ తరువాయి

అనుకూలంగా పనులు చేయించుకుంటున్నారు. వైసీపీ సభలు, సమావేశాలకు మహిళలను తరలించేందుకు జీవీఎంసీ యూసీడీ అధికారులు, సిబ్బంది సేవలను వాడుకుంటున్నారు. అలాగే తాము ఓటర్లకు తాయిలాలు పంపిణీ చేస్తే చూసీచూడ నట్టు వదిలేయాలంటూ పోలీసులు, ఎంసీసీ బృందాల్లో ఉన్న రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. వైసీపీ నేతలు చెప్పినట్టు వింటే ప్రతిపక్షాలు ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాయి. ఆధారాలను పత్రికలకు కూడా అందజే స్తుండడంతో కథనాలు ప్రచురితమైపోతున్నాయి. వీటి ఆధారంగా ఆయా అభి యోగాలు, ఆరోపణలపై ఎన్నికల సంఘం విచారణకు ఆదేశిస్తోంది.

తాజాగా జీవీఎంసీలోని ఆర్పీలంతా తమ పరిధిలోని మహిళా సంఘాలకు సంబంధించిన వివరాలు, సభ్యుల కుటుంబ సభ్యుల వివరాలను అందజేయా లంటూ యూసీడీ విభాగంలోని కొంతమంది సీఓలు వాట్సాప్‌లో మెసేజ్‌తోపాటు ఎలా తిరిగి తమకు పంపించాలనేది తెలుపుతూ ఒక ఫార్మెట్‌ను పంపించారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితం కావడంతో ఎన్నికల సంఘం సూచన మేరకు జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా వ్యవహరించిన జీవీఎంసీ అదనపు కమిషనర్ విశ్వనాథన్ అభియోగాలు వాస్తవమే నని నిర్ధారిస్తూ నివేదిక అందజేయడంతో బాధ్యులుగా గుర్తించిన 17,18,19 వార్డుల సీఓలు తిరుమలరావు, నరసింహులు, ఎస్.వి.రమణలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ శనివారం ఆదేశాలు జారీచేశారు. వీరితోపాటు జోన్-3 ఏపీడీ దుర్గాప్రసాద్‌కు షోకాజ్ నోటీసు జారీచేస్తూ, ఎన్నికలకు సంబంధించిన విధుల నుంచి తొలగించారు. కొంతమంది ఆర్పీలను కూడా ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ వ్యవహారం ప్రభు త్వ అధికారులను కలవరపాటుకు గురిచేసింది. తమ ఇబ్బందుల గురించి వైసీపీ నే తలకు చెబితే 'ఏం పర్వాలేదు. మళ్లీ మనమే అధికారంలోకి వస్తాం. అన్నీ పరిష్కరిం చేసుకోవచ్చు. ఎన్నికల్లో మాకు సహకరించాల్సిందే తప్పదు' అంటూ బలవంతం చేస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఇటువంటి తరుణంలో ఏదోవిధంగా కొన్నాళ్ల పాటు సెలవుపెట్టి వెళ్లిపోవడమే మంచిదని పలువురు ఉద్యోగులు భావిస్తున్నారు. ఇదే విషయాన్ని తమకు సన్నిహితులైన వారి వద్ద ప్రస్తావిస్తున్నారు.

హైస్కూళ్ల ప్లస్ అట్టర్‌ఫ్లాప్

... 5వ పేజీ తరువాయి

పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ)గా డిప్యూటేషన్‌పై నియమించింది. ప్రతి టీచరుకు బేసిక్ ఆధారంగా వచ్చే ఒక ఇంక్రిమెంటు ప్రతి నెలా ఇవ్వాలని విద్యా శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలో 71 మంది సీనియర్లు పీజీటీలుగా ఆరు హైస్కూలు ప్లస్‌లలో నియమితులయ్యారు. అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పనిచేసిన పలువురు టీచర్లు నగరంలో పనిచేయవచ్చునని హైస్కూలు ప్లస్‌లలో చేరిపోయారు తప్ప అంత సీరియస్‌గా తరగతుల బోధనలో మమేకం కాలేదన్న ఆరోపణలున్నాయి.

అన్ని అడ్డంకులే..

ఉన్నత పాఠశాలల్లో నాలుగు గదులు హైస్కూలు ప్లస్‌కు కేటాయించారు. పూర్తిగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి అజమాయిషీలో పీజీటీలు పనిచేయాలి. అయితే హెచ్‌ఎం, పీజీటీల మధ్య ఆధిపత్య పోరు సాగింది. దీనిపై విద్యాశాఖ దృష్టిసారించలేదు. హైస్కూలు ప్లస్‌లో ఇంటర్ తరగతులు ప్రవేశపెట్టినా అక్కడ పీజీటీలు మొత్తం పాఠశాల విద్యా శాఖ అజమాయిషీలో పనిచేస్తున్నారు. పాఠశాలలు కూడా పాఠశాల విద్య, మునిసిపల్ పరిపాలన శాఖకు చెందినవి. అయితే ఇంటర్ తరగతులకు సంబంధించి సిలబస్, పరీక్షలు మాత్రం ఇంటర్ బోర్డు, ఇంటర్ విద్యాశాఖ నిర్వహిస్తోంది. మొత్తం ఇంటర్ బోర్డు, పాఠశాల విద్యాశాఖ మధ్య సమన్వయం లేకపోవడం బోధనపై తీవ్ర ప్రభావం చూపింది. ఇంకా ఆరు హైస్కూలు ప్లస్‌లలో ఎంపీసీ, బైపీసీ విద్యార్థినులకు ఇంటర్ స్థాయిలో ప్రయోగశాలలు లేవు. సీనియర్ ఇంటర్ చదివే బాలికలు సమీపంలోని జూనియర్ కళాశాలలకు వెళ్లి అక్కడ లెక్చరర్లకు నామమాత్రం రుసుం చెల్లించి లేబొరేటరీల్లో ప్రయోగాలు చేశారు. కాగా పీజీటీలుగా 2023 జూన్‌లో చేరిన 71 మందికి ఇంటర్ విద్యా బోధనను అనుగుణంగా పునశ్చరణ తరగతులు నిర్వహించలేదు. ఈ విషయంలో ఇంటర్ విద్యా శాఖ చొరవ తీసుకోలేదు. ఇదిలావుండగా గత ఏడాది జూన్‌లో చేరిన పీజీటీలకు ఇప్పటివరకూ అదనపు ఇంక్రిమెంట్లు అందలేదు. ప్రతినెలా సగటున ఒక పీజీటీకి జీతానికి అదనంగా రూ.3 వేలు అందాలి. కానీ పరీక్ష ఫలితాలు వచ్చినా పీజీటీలకు ఇంక్రిమెంట్లు అందలేదు. శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో పరీక్ష తప్పిన బాలికలు మళ్లీ సప్లమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయడానికి స్పెషల్ తరగతులు నిర్వహించాలని విద్యా శాఖ తాజాగా ఆదేశించింది.

వచ్చే విద్యా సంవత్సరంలో మూడుచోట్ల హైస్కూలు ప్లస్

ఈ ఏడాది జూన్ నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరంలో జిల్లాలో కొత్తగా మరో మూడు ఉన్నత పాఠశాలల్లో హైస్కూలు ప్లస్‌లు ప్రారంభించనున్నారు. పద్మనాభం మండలం రెడ్డిపల్లి అగ్రహారం, గోపాలపట్నం మండలం హెచ్‌సీ వెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలు, నగరంలోని కురుపాం మార్కెట్ సమీపాన గల ఎంవీడీఎం ఉన్నత పాఠశాలలో బాలికల కోసం ఇంటర్ ప్రథమ ఏడాది తరగతులు ప్రారంభిస్తారు. ఈ మూడు ఉన్నత పాఠశాలల్లో చదువుకునే బాలికలకు అక్కడే ఇంటర్‌లో ప్రవేశాలు కల్పించేలా తల్లిదండ్రులను నచ్చజెప్పాలని హెచ్‌ఎంలకు విద్యా శాఖ ఆదేశించింది.

'జీవీఎంసీ యూసీడీ పీడీ పాపునాయుడును తొలగించాలి'

మహారాణిపేట, ఏప్రిల్ 13: జీవీఎంసీ ఈసీడీ పీడీ పాప నాయుడును విధుల నుంచి తొలగించాలని తెలుగుదేశం పార్టీ డిమాం డ్ చేసింది. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో టీడీపీ జిల్లా కార్య దర్శి పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలెక్టర్ ఎ. మల్లికార్జునను కలి సి వినతి పత్రమిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పీడీ పాప నాయుడు అధికార వైసీపీకి మద్దతుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈసందర్భంగా కలెక్టర్ స్పందిస్తు విచారణ జరిపి తగు చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో నాయకులు పతివాడ గిరిధర్, దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ మల్లికార్జునకు వినతి ప త్రమిస్తున్న టీడీపీ నాయకులు

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి



సంఘీభావం తెలుపుతున్న పౌర సంఘాల నేతలు

మర్రిపాలెం, ఏప్రిల్ 13: ప్రజల పక్షాన పోరా డే ఇండియా కూటమి అభ్యర్థులనుగెలిపిం చాల ని పౌర ప్రజా సంఘాల నేతలు కోరారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తు న్న అత్తిలి విమలకు మద్దతు గా శనివారం మర్రిపాలెంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మా ట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీలు గత ఎన్నిక సమ యంలో ఇచ్చిన హామీలు అమలుచేయలేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అత్తిలి విమల, విరసం ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ భూసి వెంకటరావు, పౌర ప్రజాసంఘాల వేదిక సమన్వయకర్త పి.చంద్ర శేఖర్, ఐద్వా నాయకురాలు బొట్టా ఈశ్వరమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు సోడాదాసు సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మన్మధరావు, పాల్గొన్నారు.

గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత

... 5వ పేజీ తరువాయి

పరిష్కరించకపోవడంతో పోర్టు కార్మికులు మరోసారి ఆందోళనకు దిగారు. ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ వచ్చి కార్మిక నాయకులతో చర్చలు జరిపినప్పటికీ కార్మికుల వెనక్కి తగ్గలేదు. కలెక్టర్ సమక్షంలోనే చర్చలు జరగాలని డిమాండ్ చేశారు. కార్మికులు, నిర్వాసితుల ఆందోళనల నేపథ్యంలో పోర్టు ప్రధానగేటు పరిసర ప్రాంతాల్లో స్థానిక పోలీసులతో పాటు సీఐఎస్‌ఎఫ్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది భారీగా మోహ రించారు.

కార్మికులు సంయమనం పాటించాలి: కలెక్టర్

మహారాణిపేట: గంగవరం పోర్టు కార్మికుల ఆందోళనపై శనివారం జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున చర్చలు నిర్వహించారు. ఎన్ని కల నియమావళి అమలులో ఉన్నందున, సంయమనం పాటించాలని కార్మిక సంఘాల నాయకులకు సూచించారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లామని, వారు కొంత సమయం కోరా రని కలెక్టర్ వివరించారు. అప్పటివరకూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని కార్మికులకు కోరారు. ఈ సమావేశంలో పోలీసు కమిష నర్ రవిశంకర్ అయ్యన్నార్, గంగవరం పోర్టు సీఈవో అమిత్ మాలిక్, డీసీపీ సత్తిబాబు, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, కార్మిక సంఘాల నాయ కులు పాల్గొన్నారు.


పెద్దిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గంటా శ్రీనివాసరావు


ఎల్‌వీ పాలెంలో పూలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

టీడీపీతోనే ప్రజలకు సుపరిపాలన

- వైసీపీ తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు
- భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు

ఆనందపురం, ఏప్రిల్ 13 : ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి టీడీపీ పాలనతోనే సాధ్యమని ఆ పార్టీ భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన పెద్దిపాలెం, వెల్లంకి, ఎల్‌వీపాలెం, ఆనందపురం, బీపీవి కల్లాలు పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కేరాఫ్ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఎన్టీ రామారావు హయాంలో రెండు రూపాయలకు కిలో బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, రాయితీపై దుస్తులు, మహిళలకు ఆస్తి హక్కు, స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల, తదితర పథకాలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. పేదల పక్షాన పోరాడిన ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబునాయుడు కూడా నడుస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాల అమలు బాధ్యత తీసుకుని చంద్రబాబు, పవన్ కల్యాణ్ బాండ్ పేపర్‌పై సంతకాలు చేసి ప్రజలకు భరోసా ఇవ్వబోతున్నారన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే రూ. 4 వేల పెన్షన్, కుటుంబంలో ఎంతమంది ఆడ పిల్లలు ఉంటే అంత మందికి రూ. 15 వేల వంతున ఆడ బిడ్డ నిధి ఇస్తామన్నారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్టు ప్రకటించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.వైసీపీ తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని కోరారు. కాగా ఆయా గ్రామాల్లో గంటాకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. వెల్లంకిలో సుమారు మూడు వందల బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, బీజేపీ ఇన్‌చార్జి కంటుభుక్త రామానాయుడు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో వైసీసీ చేసిన అభివృద్ధి శూన్యం

భీమునిపట్నం (రూరల్) : వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమని భీమిలి టీడీపీ అభ్యర్థి తనయుడు గంటా రవితేజ అన్నారు. శనివారం ఆయన దాకమర్రి పంచాయతీలో కార్యకర్తలతో మాట్లాడారు. గంటాకు లక్ష ఓట్ల మెజారిటీ తీసుకురావడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చాక దాకమర్రిలోని రోడ్లు, కాలువల సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.ఈ సమావేశంలో భీమిలి టీడీపీ రూరల్ అధ్యక్షుడు రాజు, దాకమర్రి మాజీ సర్పంచ్ అల్లు చిన్నయ్య, ప్రకాశరావు, బాబూరావు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.


ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎంవీవీ సత్యనారాయణ

ప్రజా సేవకు నేను సిద్ధం : ఎంవీవీ

పెదవాల్తేరు, ఏప్రిల్ 13 : తూర్పు నియోజకవర్గం ప్రజలకు సేవ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎంపీ, వైసీపీ తూర్పు అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. శనివారం రాత్రి 20వ వార్డు పెదవాల్తేరు గాంధీ బొమ్మ సెంటర్‌లో జరిగిన సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. వలంటీర్ వ్యవస్థను రద్దు చేయడమే చంద్రబాబునాయుడు లక్ష్యం అన్నారు. ఏ రోజైనా మీ పిల్లల భవిష్యత్తు గురించి చంద్రబాబు ఆలోచించారా అని ప్రశ్నించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ జగనన్న సంక్షేమ పథకాలు ఆగలేదని గుర్తుచేశారు. అలాగే వార్డులో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. కుల మతాలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు, పెన్షన్లు అందించామని చెప్పారు. వైసీపీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పీవీ నారాయణ, కార్పొరేటర్ మువ్వల లక్ష్మీ సురేష్, మండల అధ్యక్షుడు మువ్వల సురేష్, కిరణ్ రెడ్డి, అల్లంపల్లి రాజబాబు, జీవీ రామచంద్రరావు, ఇన్‌చార్జిలు, డైరెక్టర్లు, ఛైర్మన్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకముందు ఆయన 19వ వార్డులోని వాసవానిపాలెం, శివగణేష్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ వార్డు ఇన్‌చార్జి సూరాడ వెంకలక్ష్మి దాసు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించి సీఎం జగన్ పేదల హృదయాల్లో నిలిచిపోయారని కొనియాడారు. కాగా ప్రచారంలో అడుగడుగునా ప్రజలు ఆయనకు హారతులు పడుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


ఎండాడలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఎండాడలో గంటాకు మద్దతుగా ప్రచారం

ఎండాడ, ఏప్రిల్ 13 : జీవీఎంసీ 8వ వార్డు ఎండాడలోని శాంతి నగర్, గణేష్‌నగర్‌లో భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు మద్దతుగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి, వచ్చే ఎన్నికల్లో తమ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు టీడీపీ అధ్యక్షుడు చెట్టిపల్లి గోపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చినగోపి, బాబూరావు, పరమేశ్వరరావు, దొరబాబు, మంగాదేవి, బెల్లాన శ్రీనివాసరావు, జనసేన నాయకుడు అశ్వంత్, బీజేపీ నాయకుడు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డులో వెలగపూడికి మద్దతుగా...

వెంకోజీపాలెం : తూర్పు నియోజకవర్గంలో వెలగపూడి రామకృష్ణబాబును మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని 15వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ కోరారు. శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పాతవెంకోజీపాలెంలో ప్రచారం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, గోవింద్, కర్రి గౌరి, వరలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కొమ్మాది : రాష్ట్రం బాగుండాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సి ఉందని ఆ పార్టీ విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు గరె గురునాథ్ అన్నారు. శనివారం ఆయన పీఎంపాలెం ఆర్‌హెచ్ కాలనీలో గంటాకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు టీడీపీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'తూర్పులో ఎంవీవీని గెలిపించండి'

వెంకోజీపాలెం, ఏప్రిల్ 13 : తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణకు మద్దతుగా 16వ వార్డులో ఆ పార్టీ తూర్పు ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఎంవీవీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు.

'భీమిలిని అభివృద్ధి పథంలో నడిపిస్తా'

మధురవాడ, ఏప్రిల్ 13 : భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని జై భారత్ పార్టీ అభ్యర్థి ఇల్లిపిల్లి అనీల్ కుమార్ కోరారు. శనివారం ఆయన ఏడో వార్డు నగరంపాలెంలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు.

విద్యతోనే సామాజిక సాధికారత

వెంకోజీపాలెం, ఏప్రిల్ 13 : విద్యతోనే సామాజిక సాధికారత సాధ్యమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఏయూలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ శోధ్ పీఠ్, ఉన్నతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్, రేడియంట్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సంయుక్తంగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సును శనివారం ఆయన ప్రారంభించారు. వర్చువల్ విధానంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ మాట్లాడుతూ దేశం ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి సాధించాలని అంబేడ్కర్ కోరుకునేవారని చెప్పారు. నేడు డిజిటల్ ఇండియాతో ప్రజలందరికీ సేవలు చేరువవుతున్నాయని, గ్రామీణ భారతావనిని అనుసంధానం చేయడానికి డిజిటల్ ఇండియా వారధిగా నిలుస్తోందని తెలిపారు.

అనధికార నిర్మాణం పరిశీలన



వెంకోజీపాలెం, ఏప్రిల్ 13 : శివాజీపాలెంలో ఏయూకు చెందిన మహిళా కళాశాల వసతి భవనాలను ఆనుకుని ఉన్న ప్రాంతంలో అనధికారికంగా నిర్మిస్తున్న భవనాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ శనివారం పరిశీలించారు. ఏయూ స్థలంలో అనధికార నిర్మాణాలు జరుగుతున్నాయని యూనివర్సిటీ ఇంజినీర్ చేసిన ఫిర్యాదు మేరకు ఆ స్థలాన్ని పరిశీలించారు. దీనిపై సదరు భవన నిర్మాణదారుడిని ప్రశ్నించారు. వెంటనే జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు. భవన నిర్మాణం చేపట్టే సమయంలో సర్వే జరిపి సరైన హద్దులు నిర్ణయించుకున్న తరువాతే పనులు ప్రారంభించాల్సి ఉందని, వెంటనే పనులు నిలిపివేయాలని భవన యజమాన్ని కోరారు. స్థలంపై కచ్చితమైన స్పష్టత వచ్చిన తరువాతే పనులు చేపట్టాలని సూచించారు.

ఇందూ జ్ఞాన వేదిక క్యాలెండర్లు పంపిణీ

పద్మనాభం, ఏప్రిల్ 13 : మండలంలోని మద్ది గ్రామంలో త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం క్రోధి నామ సంవత్సరం ఉగాది తెలుగు క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఎంపీపీ కె. రాంబాబు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం వాటిని పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కె. దామోదరరావు, విజయరాంపురం వేదిక కమిటీ అధ్యక్షుడు త్రినాథరావు, సభ్యులు కృష్ణసూరప్పడు, సురేష్, శ్రీనివాసరావు, సూర్యనారాయణ, పైడన్న పాల్గొన్నారు.


భీమిలిలోని క్యాంపు కార్యాయంలో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ముత్తంశెట్టి

ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం, ఏప్రిల్ 13 : ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సూచించారు. శనివారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 16 మంది వైసీపీ సర్పంచులు ఉండగా ఒకరు మాత్రమే టీడీపీలో చేరారన్నారు.కానీ అందరూ వెళ్లిపోయినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మవద్దన్నారు. ప్రతి ఓటరును కలిసి ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలని చెప్పారు.ముఖ్యమంత్రి జగన్ చాలా దూరదృష్టితో ఆలోచించి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా సచివాలయ వ్యవస్థ, విద్యా రంగంలో మార్పులు, 17 వైద్య కళాశాలల ఏర్పాటు, హార్బర్లు, ఫిషింగ్ జెట్టీల నిర్మాణం, ఇలా ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. చంద్రబాబునాయుడు వలంటీర్ వ్యవస్థను అర్థం చేసుకోవడానికి చాలా ఏళ్లు పట్టాయని, ఎన్నో విమర్శలు చేసిన వారు ఇప్పుడు వలంటీర్లకు అనుకూలంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సచివాలయ వ్యవస్థ కూడా తొలుత ఆయనకు అర్థం కాలేదని, ఇపుడు అర్థం చేసుకుని మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబు గెలిస్తే డబ్బున్నవాడికే మేలు చేస్తారని,జగన్ గెలిస్తే అన్ని వర్గాలకు మేలు చేస్తారని చెప్పారు. భీమిలిలో తాను గతంలో కంటే డబుల్ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో భీమిలి ఎంపపీ దంతులూరి వాసురాజు, నాయకులు దాట్ల పెదబాబు, యలమంచిలి సూర్యనారాయణ, కంటుబోతు రాంబాబు, బోని బంగారునాయుడు, కోరాడ లక్ష్మణ, గాడు శ్రీను, నరగడ రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు.

సింహాచలంలో...

సింహాచలం : జీవీఎంసీ 98వ వార్డు విజినిగిరిపాలెంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామానికి చెందిన కొందరు యువకులు, రైతులు పంచ గ్రామాల భూసమస్య గురించి అడగ్గా కోర్టు పరిధిలో ఉందని, త్వరలోనే పరిష్కారం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు అప్పలస్వామి, వరంబాబు, సత్తిబాబు పాల్గొన్నారు.


విజినిగిరిపాలెంలో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పూనుగట్టు నిర్మించాలని వినతి

భీమునిపట్నం, ఏప్రిల్ 13 : చిట్టివలస గోస్తనీ నదిపై పూను గట్టు నిర్మించాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కోరారు. శనివారం వారు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టరు ఎస్ఎల్ రావు మాట్లాడుతూ గతంలో ఉన్న పూను గట్టు శిథిలం కావడంతో నదిలోకి సముద్రపు నీరు వస్తుందని, దీనివల్ల నది పరీవాహక ప్రాంతంలో వున్న మంచి నీటి పథకాలు ఉప్పు నీటిమయంగా మారుతున్నాయన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న గట్టు ప్రదేశంలో కొత్తగా పూను గట్టు నిర్మిస్తే ఎంతో ప్రయోజనకరంగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ భీమిలి అధ్యక్షుడు రాజేటి బసవ కృష్ణమూర్తి, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి, ఓఎస్డీ ఫౌండేషన్ అధ్యక్షుడు దల్లై శివ, భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు వాండ్రాసి సతీష్, అరవింద్ పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలాన్ని పరిరక్షించాలని ఆందోళన

భీమునిపట్నం, ఏప్రిల్ 13 : బీచ్ రోడ్డులో ఉన్న జల గెడ్డ శ్మశానవాటిక స్థలాన్ని పరిరక్షించాలని ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారులు శనివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేళ్లుగా ఆ ప్రదేశాన్ని శ్మశానవాటికగా వినియోగిస్తున్నామని, ప్రస్తుతం ప్రైవేటు రిసార్టు యాజమానులు స్థలాన్ని చదును చేసి, రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలకు వినియోగిస్తున్నారన్నారు. ఉదయం మృతదేహాన్ని ఖననం చేస్తే 13 రోజుల వరకూ పలు కార్యక్రమాలు వుంటాయని, మరుసటి రోజు వెళితే అక్కడ ఆనవాళ్లు కనబడకుండా స్థలాన్ని చదును చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, సెక్రటరీ వాసుపల్లి కొండబాబు, కోశాధికారి కొండబాబు, షణ్ముఖరావు, పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సత్కారం



భీమునిపట్నం(రూరల్), ఏప్రిల్ 13 : పోలీసు శాఖలో పనిచేస్తూ క్రీడల్లో రాణిస్తున్న సిబ్బందిని ప్రోత్సహించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నగర సీపీ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. శనివారం ఆయన చిప్పాడలోని దివీస్ కార్యాలయంలో జరిగిన కానిస్టేబుల్ పరవాడ కృష్ణ అభినందన సభలో మాట్లాడారు. ఐరన్ మేన్‌గా పేరొంది మూడుసార్లు పలు క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన కృష్ణ పోలీసు శాఖలో పనిచేయడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ డైరెక్టర్ డి. దేవేందర్, సంస్థ ఉపాధ్యక్షుడు ఎల్‌వీ రమణ, జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, సీఐ రమేష్, సామాజిక సేవా విభాగం మేనేజరు సురేష్, పాల్గొన్నారు.

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

తగరపువలస, ఏప్రిల్ 13 : భీమిలి మండలంలో ఆదివారం నుంచి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్టు చిట్టివలస అగ్నిమాపక కేంద్రం అధికారి పి. శ్రీనివాసరాజు తెలిపారు. వారం రోజుల పాటు ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తామని చెప్పారు.

ఘనంగా రామాలయం వార్షికోత్సవం

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 13 : మండలంలోని కృష్ణంరాజుపేటలో రామాలయం వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

పద్మనాభం (రూరల్), ఏప్రిల్ 13 : మండలంలోని మద్ది, తునిపొలం, బందేవుపురం, పల్లి గ్రామాల్లో టీడీపీ నాయకులు శనివారం సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రజలకు చంద్రబాబు ప్రకటించిన ఆరు పథకాల గురించి వివరించారు.


తనకు ఓటు వేయాల్సిందిగా వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న ఎంవీవీ

టీడీపీని గెలిపించి, అభివృద్ధికి సహకరించండి

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, ఏప్రిల్ 13 : వచ్చే ఎన్నికల్లో ప్రజలు టీడీపీని గెలిపించి, రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని తూర్పు నియోజక వర్గం టీడీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కోరారు. శనివారం ఆయన పదో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్ ఆధ్వర్యంలో బీఎస్ఆర్ నగర్‌లో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, శ్రీభరత్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, 12వ వార్డు ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు, నాయకులు ఏడువాక సన్యాసిరావు, గాడు అప్పలనాయుడు, కేతా సత్యన్నారాయణ, గాడి సత్యం, కె. కొండమ్మ, వీసం అప్పారావు, మద్దిల రాజేష్, జనసేన నాయకుడు అన్నం తిరుపతిరావు, బుగత తాతారావు పాల్గొన్నారు.


ఆదర్శనగర్‌లో ప్రచారం చేస్తున్న వెలగపూడి

ఎంవీపీ కాలనీ : తూర్పు నియోజకవర్గంలో టీడీపీ ఎన్నికల ప్రచారం వేగవంతం చేసింది. పలు వార్డుల్లో స్థానిక నాయకులు ప్రచారం చేస్తుండగా, కొన్నిచోట్ల ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాదయాత్రలతో ఓటర్లను కలుస్తున్నారు. శనివారం ఆయన ఆదర్శనగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం వస్తే రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడె పట్టాభిరాం, కాళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భీమిలిలో నేడు ఎల్లమ్మ తల్లి నెల పండుగ

భీమునిపట్నం, ఏప్రిల్ 13 : పట్టణంలోని రెల్లివీధిలో ఎల్లమ్మ తల్లి నెల పండుగ ఆదివారం జరగనున్నట్టు ఆలయ నిర్వాహకుడు వెరుపండా శేఖర్ తెలిపారు. గత నెలలో అమ్మవారి ఉత్సవాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈమేరకు ఆదివారం ఉదయం ఏడు నుంచి అమ్మవారికి పూజలు, అభిషేకాలు చేయనున్నారు. అనంతరం దర్శనాలు కల్పించనున్నారు.

సినిమా గైడ్

- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** గోకుల్, శ్రీకన్య, మౌర్య (గోపాలపట్నం) హెవెన్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), దుర్గ (మధురవాడ)
- **లవ్ గురు :** శారద, సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక),
- **శ్రీరంగనీతులు :** కిన్నెర, శ్రీ నరసింహ (గోపాలపట్నం),
- **ది ఫ్యామిలీ స్టార్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), శ్రీకన్య-1, హెవెన్, సీతారామయ్య (పరవాడ), సప్తగిరి (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి),
- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి,
- **భరతనాట్యం :** రమాదేవి, లక్ష్మీకాంత్ (గాజువాక), తాతా (తగరపువలస), సుకన్య (గోపాలపట్నం)
- **ప్రేమలు :** వెంకటేశ్వర, లీలామహల్

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 18, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 26, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 30, బీరకాయలు 36, ఆనపకాయలు 14, కాలీఫ్లవర్ 26, క్యాబేజ్ 26, క్యారెట్ 30, దొండకాయలు 20, బంగాళా దుంపలు 27, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 30, అల్లం (పాతది) 155, బరబటి 26, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 28, దోస కాయలు 14, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 50, ఆగాకర 110, పొటల్స్ 68, కీరదోస 20, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 30, చిలగడదుంపలు 30, కంద 60, దేముడు చిక్కుడు 62, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 45, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	115
ఫారం ధర	--	135
విత్ స్కిన్	--	240
స్కిన్‌లెస్	--	250

మరికొన్ని సిటీ వార్తలు పేజీ[లో..

మూగ జీవాల దాహార్తి తీర్చండి : జీవీఎంసీ కమిషనర్

వెంకోజీపాలెం, ఏప్రిల్ 13 : వేసవి నేపథ్యంలో పక్షులు, మూగజీవాల దాహార్తి తీర్చడాన్ని ప్రజలు సామాజిక బాధ్యతగా భావించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఎండలు విపరీతంగా ఉండడంతో పక్షులను, మూగ జీవాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. ప్రతి ఇంటిపై, పరిసరాల్లో ప్రతిరోజూ నీటి తొట్టెలలో నీటిని, చిరుధాన్యాలను ఏర్పాటు చేసి వాటి దాహన్ని, ఆకలి తీర్చాలని కోరారు. అలాగే అంతరించిపోతున్న పిచ్చుకల సంతతిని కాపాడుకునేందుకు నివాసిత పరిసరాల్లో పిచ్చుక గూళ్లు ఏర్పాటు చేసి, వాటి ఆహారం ఉంచాలని చెప్పారు. ఎండల తీవ్రత దృష్ట్యా వృద్ధులు, చిన్నపిల్లలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.